1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
శనివారం ఆగస్టు 10, 2024 www.navatelangana.com

మాజీ సీఎం బుద్ధదేవ్ భట్టాచార్యకు నివాళులు



నవతెలంగాణ- దేవరకొండ

పట్టణకేంద్రంలో సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారంపశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యులు బుద్దదేవ్ భట్టాచార్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేవరకొండ మండల కార్యదర్శి నల్ల వెంకటయ్య మాట్లాడుతూ ప్రజా ఉద్యమంలో ప్రజల మద్దతు కలిగి అనేక ఉద్యమాల్లో ముందుంది నడిపి రాష్ట్ర ముఖ్యమంత్రిగా సుమారుగా 11 ఏండ్లు సేవలందించినటువంటి మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ కమిటీ సభ్యులు బిజిలి లింగయ్య, నాగంటి నాగరాజు, పెరిక విజయ్ కుమార్, ఎండీ రహీం,షేక్ ఎండి ఇక్బాల్ వలి,బుడిగ వెంకటేష్, ఖమ్మంపాటి ఆంజనేయులు పాల్గొన్నారు.

వక్ఫ్ భూములను పెట్టుబడిదారులకు అప్పగించొద్దు

నవతెలంగాణ-మిర్యాలగూడ



వక్ఫ్ భూములను పెట్టుబడిదారులకు అప్పగించవద్దని ఏఐఎంఐఎం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో డీఏఓ సాధక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా సహా కార్యదర్శి సయ్యద్ ఫారుక్ మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు ఆస్తులను పెట్టుబడిదారులకు అప్పగించి ముస్లిం మైనారిటీలకు అన్యాయం చెయాలని కేంద్రం చూస్తుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీఎంపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు వజ్రగిరి అంజయ్య, ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు సైదా నాయక్ రత్నం ,అంబేద్కర్ యువజన సంఘం నాయకులు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



ప్రపంచ పర్యాటకంగా..అన్నపూర్ణగా.. చారిత్రక ప్రాంతంలో వెలసిన ఆధునిక దేవాలయం.. రైతన్న నీటి అవసరాలతో పాటు విద్యుత్తు అవసరాలను తీర్చే ఈ బహుళార్థసాధక ప్రాజెక్టు ప్రపంచంలోనే ఓ అద్భుతంగా పేరుగాంచిన నాగార్జున సాగర్ కు పర్యాటకుల తాకిడి మొదలైంది. పర్యాటకులకు మళ్లీ మళ్లీ చూడాలనిపించే ప్రాంతం కావడం.. ఎన్నిసార్లు చూసినా తనివితీరని ప్రదేశం ప్రస్తుతం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరుకొని జలకళను సంతరించుకుంది. నాగార్జునసాగర్ ఎటుచూసినా పచ్చని చెట్లు, ఎత్తైన కొండలు సూపరులను ఇట్టే కట్టిపడేస్తుంది.

సాగర్‌ను చూసొద్దాం..

- కనువిందు చేస్తున్నఎత్తిపోతల జలపాతం
- పెరిగిన పర్యాటకుల తాకిడి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జున సాగర్ లో చూడవలసిన ప్రాంతాలు ప్రధాన జల విద్యుత్ కేంద్రం,నాగార్జున కొండ, ఎత్తిపోతల జలపాతం,అనుపు,బుద్ధవనం ఇలా ఎన్నో అందమైన ప్రదేశాలు సాగర్ లో మన ముందుంటాయి.తెలంగాణ,ఆంధ్ర సరిహద్దు ప్రాంతంలో ఉన్న నాగార్జున సాగర్ చుట్టుపక్కల ఉన్న పర్యాటక ప్రాంతాలను వీక్షించడానికి రెండు తెలుగు రాష్ట్రాల పర్యాటకులు కాకుండా చుట్టూ ప్రక్కల రాష్ట్రాల నుండి పర్యాటకులు వస్తున్నారు. బుద్ధవనంకు పర్యాటకుల తాకిడి మొదలైంది.అలాగే తెలంగాణ,ఆంధ్ర రాష్ట్రాలు ఏర్పాటు చేసిన లాంచీలో వెళ్ళుటకు ఆయా టూరిజం అధికారులు ఏర్పాటు చేశారు.

నాగార్జునకొండ మ్యూజియం

సాగర్‌కు 14 కిలోమీటర్ల దూరంలో జలాశయం మధ్యలో నాగార్జున కొండ కలదు. అక్కడకు వెళ్ళుటకు లాంచీలో ప్రయాణం చేయాల్సిందే నాగార్జునుడు నడయాడిన బుద్ధుని స్తూపాలు, చైత్యాలు, అలనాటి వస్తువులు, బుద్ధుని చరిత్రకు సంబంధించి ఆనవాళ్లు ఇక్కడ నిక్షిప్తమై ఉన్నాయి. తెలంగాణలో టూరిజం శాఖ నాగార్జున కొండకు ప్రత్యేక లాంచి లను నడుపుతుంది.

పర్యాటకులను ఆకర్షిస్తున్న బుద్ధవనం

నాగార్జున సాగర్‌లో ఏర్పాటు చేసిన బద్ధ వనం ను ప్రపంచ స్థాయిలో అద్భుతంగా,ప్రముఖ బౌద్ధ క్షేత్రం గా,అన్ని హంగు లతో ఆకర్ష నీయంగా తెలంగాణ ప్రభుత్వం తీర్చిదిద్దారు.నాగార్జునసాగర్ రిజర్వాయర్? తీరంలో 274 ఎకరాల్లో ఏర్పాటు చేసిన బుద్ధవనం పర్యాటకులను ఆకట్టుకుంటోంది.బుద్ధవనంలో పర్యాటకుల రద్దీ క్రమంగా పెరుగుతూ వస్తోంది. రాష్ట్రంలోని నలమూలల నుంచే కాకుండా వియత్నాం, కొరియా దేశాల నుంచి కూడా బౌద్ధ మతస్తులు, టూరిస్టులు బుద్ధవనాన్ని సందర్శిస్తున్నారు.

కనువిందు చేస్తున్నఎత్తిపోతల జలపాతం

ఎత్తిపోతల జలపాతము నాగార్జునసాగర్ నుండి మాచర్ల మార్గంలో 11 కిలోమీటర్ల దూరములో గుంటూరు జిల్లా లో ఉంది.70 అడుగుల ఎత్తున్న ఈ జలపాతము కృష్ణా నది ఉపనది అయిన చంద్రవంక నదిపై ఉంది. చంద్రవంక నది నల్లమల



శ్రేణుల తూర్పు కొండలలో ముటుకూరు వద్ద పుట్టి, తుమ్మకోట అభయారణ్యములో తాళ్ళపల్లె వద్ద 70 అడుగులనుండి ఎత్తునుండి పడి ఉత్తర దిశగా ప్రయాణించి, తుమ్మకోటకు వాయువ్యాన కృష్ణా నదిలో కలుస్తున్నది.ఇక్కడ మొసళ్ళ పెంపక కేంద్రం ఉంది.

అలయాలు

ఈ లోయలో వెలిసిన దత్తాత్రేయస్వామి సుగాలీయుల ఇలవేలుపు. ప్రతి ఏటా తొలి ఏకాదశినాడు జరిగే తిరునాళ్ళకు సమీప జిల్లాల్లోని సుగాలీలు అసంఖ్యాకంగా హాజరవుతారు. మధుమతీదేవి, రంగనాధస్వామి, చౌడేశ్వరీదేవి ఆలయాలు కూడా ఇక్కడున్నాయి. ఈ దేవాలయాలు ఎత్తిపోతల జలపాతానికి దిగువభాగంలో ఉన్న అతిపురాతన దేవాలయాలు.

చారిత్రక కట్టడాలకు నిలయం అనుపు

ఆచార్య నాగార్జునుడు క్రీ.శ. 4వ శతాబ్దంలో ఇక్కడ ఓ విశ్వవిద్యాలయాన్ని నిర్మించినట్లు చారిత్ర చెబుతోంది. వీటి ఆధారాలను నాగార్జున కొండపై చూడొచ్చు. అలాగే 'అనుపు' అనే ప్రాంతంలో కూడా ఆనాటి కట్టడాలు పదిలంగా ఉన్నాయి. ఇది సాగర్‌లో ముంపునకు గురికాలేదు. ఆనకట్టకు దక్షిణం వైపున సుమారు ఎనిమిది కిలోమీటర్ల దూరంలో అనుపు ఉంది.

సాగర్ జలాశయానికి తగ్గని వరద ఉధృతి

శ్రీశైలం ప్రాజెక్టు నుండి 3,11,491 క్యూసెక్కుల వరద నీరు రాక

నాగార్జునసాగర్ రిజర్వాయర్కు వరద వరద ఉధృక్తి కొనసాగుతుంది.శుక్రవారంనాడు శ్రీశైలం జలాశయం నుండి 3,11,491 క్యూసెక్కుల వరద ఉధృక్తి కొనసాగుతుండటంతో డ్యామ్ అధికారులు 26 గేట్లను ఎత్తి వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. 22గేట్లను 5అడుగులు,4గేట్లను 10అడుగుల మేర ఎత్తి 2,30,504 క్యూసెక్కుల నీటిని మొత్తం 26గేట్ల ద్వారా దిగువకు విడుదల చేస్తున్నారు.దీనితో నాగార్జునసాగర్ డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 587.50 అడుగులవద్ద నీరు నిల్వవుంది.డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 305.8030 టీఎంసీల నీరు నిల్వ ఉంది.ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 29,029 క్యూసెక్కుల నీటిని,కుడి కాలువ ద్వారా 8680 క్యూసెక్కుల నీటిని,ఎడమ కాల్వద్వారా 8367 క్యూసెక్కుల నీటిని,ఎస్.ఎల్.బి.సి ద్వారా 1800 క్యూసెక్కుల నీటిని,లోలేవల్ కెనాల్ ద్వారా నీటి విడుదల లేదు.రిజర్వాయర్ నుండి మొత్తం 2,78,380 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

తగ్గని పర్యాటకుల రద్దీ

నాగార్జునసాగర్ డ్యామ్ అందాలను లైవ్ లో చూసేందుకు 5వ రోజు పర్యాటకులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.పోలీసుల ముందస్తు బందోబస్తును ఏర్పాటు చేయడం ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా వచ్చిన వాహనాలను ఖాళీ ప్రదేశంలో పార్కింగ్ చెపియడంతో పర్యాటకులు కాలినడకన జలవిద్యుత్ కేంద్రం వద్దకు వెళ్లి డ్యామ్ అందాలను తిలకిస్తున్నారు. అదేవిధంగా లాంచీ స్టేషన్ వద్ద,కొత్త బ్రిడ్జి,పాత వంతెన,డ్యామ్ ఎంట్రన్స్ భాగంలో పర్యాటకుల సందడి వాతావరణం నెలకొంది.సాగర్ అందాలను తనివితీరా చూస్తూ తమ ఆనందాన్ని తోటి వారితో పంచుకుంటున్నారు.డ్యామ్ దిగువ భాగాన పర్యాటకులు సెల్ఫీలు దిగుతూ ఎంజాయ్ చేస్తున్నారు.



కేంద్ర బడ్జెట్‌ను సవరించకపోతే దేశవ్యాప్త ఉద్యమం

- క్విట్ ఇండియా స్ఫూర్తితో ప్రజలు పోరాటాల సిద్ధం కావాలి
- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

కేంద్ర ప్రభుత్వం జూన్ 3న పార్లమెంటులో ప్రవేశపెట్టిన 48 లక్షల 20వేల 512 కోట్ల బడ్జెట్ కార్పొరేట్ అనుకూల బడ్జెట్ అని దీన్ని సవరించి 90 శాతంగా ఉన్న ప్రజల సంక్షేమానికి తగిన నిధులు కేటాయించకపోతే దేశవ్యాప్తంగా మరో ఉద్యమాన్ని నిర్మిస్తామని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య, రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సిహెచ్. లక్ష్మీనారాయణ హెచ్చరించారు. జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్లు, సంయుక్త కిసాన్ మోర్చ పిలుపుమేరకు సీఐటీయూ, తెలంగాణ వ్యవసాయ కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కేంద్రంలోని సుభాష్ సెంటర్‌లో కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక బడ్జెట్‌ను నిరసిస్తూ ష కార్డులతో నల్ల బ్యానర్ ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 9 ఆగస్టు 1942లో ఈ దేశాన్ని వదిలి వెళ్ళండి (క్విట్ ఇండియా) అని తెల్లదొరలకు వ్యతిరేకంగా పిలుపునిస్తే, నేడు నరేంద్ర మోడీ ఎర్ర తివాచీ పరచి విదేశీ, స్వదేశీ గుత్త పెట్టుబడిదారీ కంపెనీలకు స్వాగతం పలుకుతున్నారని విమర్శించారు. లేబర్ కోడ్ లను నోటిఫై చేయడం, భారతీయ న్యాయ సంహిత 2023 ను అమలు చేస్తుందన్నారు. పెద్ద కార్పొరేట్లకు ఆర్థిక వెసులుబాట్లు కల్పించే చర్యలు వేగవంతం చేసిందన్నారు. పరిపాలనలోకి వచ్చిన 20 రోజుల్లోనే మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం దేశవ్యాప్తంగా మైనార్టీల పైన దాడులకు దిగుతుందన్నారు. ఆర్ఎస్ఎస్ దాని హిందుత్వ ఎజెండాను అమలు చేసే పనిలో ఉందని విమర్శించారు. అత్యంత కీలకమైన వ్యవసాయ, పారిశ్రామిక రంగానికి ఈ బడ్జెట్ ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణ లో భాగంగా సింగరేణి 61 బ్లాక్ లను ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టే ప్రక్రియను ఇప్పటికే ప్రారంభించిందన్నారు. కిషన్ రెడ్డి బొగ్గు బ్లాక్ ల మంత్రిగా ఉండి తెలంగాణలోని మంచిర్యాల జిల్లాలోని శ్రావణ్ పల్లి బొగ్గు బ్లాక్ ను వేలం పాట పాడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. దేశంలోని అన్ని రంగాల కార్మికులకు కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, కనీస పెన్షన్ 10వేలు ఇవ్వాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఈనెల 14న జన జాగరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ. నరేష్ ,కె. శంకర్ సిఐటియు జిల్లా నాయకులు అద్దంకి నరసింహ, పి. సత్యనారాయణ, ఎస్. సైదాచారి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మన్యం బిక్షం, కట్ట అంజయ్య రైతు సంఘం జిల్లా నాయకులు టి. యాదవ రెడ్డి, పాక లింగయ్య కె. అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

స్వచదనం, పచ్చదనంతోనే ఆరోగ్యం

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



స్వచదనం, పచ్చదనం తోనే ఆరోగ్యమని ఎమ్మెల్యే బత్తుల లక్షారెడ్డి అన్నారు. శుక్రవారం డ్రై డే సందర్భంగా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 2 కె రన్ నిర్వహించారు. మున్సిపాలిటీ నుంచి బస్టాండ్ మీదుగా రాజీవ్ చౌక్ వరకు రన్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో బాగంగా స్వచ్ఛదనం, పచ్చదనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ పారిశుద్ధ్య పరిశుభ్రత పాటించాలన్నారు. ప్లాస్టిక్ ను పూర్తిగా నివారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండి యూసుఫ్,, ఎంఈ వెంకన్న, టిపిఓ సోమయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తమ్ముడు బోయిన అర్జున్, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లాకు ఏదైనా చేయాలనేదే నా తపన

- గ్రామీణ ప్రజలకు సేవ అందించడమే ప్రథమ లక్ష్యం
- త్వరలోనే యూట్యూబ్ ఛానల్ ప్రారంభం
- నూతన డీఆర్‌డీఏ పీడీ శేఖర్ రెడ్డి

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్



'మాది నల్లగొండ నే కాబట్టి జిల్లాకు ఏదైనా చేయాలనేదే నా తపన.. గ్రామీణ ప్రజలకు సేవ చేయడమే ప్రథమ లక్ష్యం. ప్రభుత్వ పథకాలను జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా గ్రామీణ ప్రజలకు అందించేలా చర్యలు తీసుకుంటాం. ఆ దిశగా ఉద్యోగులు సిబ్బంది ప్రయాణం చేయాల్సి ఉంది.' అని నల్లగొండ జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ఎర్రబెల్లి శేఖర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన బాధ్యతలు స్వీకరించిన అనంతరం నవతెలంగాణ తో మాట్లాడారు. ఉపాధి హామీ చట్టం, సెర్ప్, వ్యవసాయ ఆధారిత అన్ని పథకాలను సక్రమంగా ప్రజలకు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నల్లగొండ పీడీగా గతంలో పనిచేసిన సందర్భంలో కరోనా, ఎలక్షన్ల సమయం కావడంతో జిల్లాకు కావలసినంత సేవ చేయలేకపోయానని అందుకే జిల్లా ప్రజలకు మరింత సేవా చేయాలనే ఉద్దేశంతోనే తిరిగి ఇక్కడికి రావడం జరిగిందని వివరించారు. ఉద్యోగులు ప్రజల కోసం పని చేస్తే నేను వారికోసం పనిచేస్తానన్నారు. మార్చి 2017 - 2018 సెప్టెంబర్ వరకు వరంగల్ పీడీగా పని చేశానని ఆ సమయంలో నేషనల్ అవార్డుతో పాటు 7 రాష్ట్రస్థాయి అవార్డులు, వాటితో పాటు జిల్లా స్థాయి అవార్డులు ఎన్నో వచ్చాయని తెలిపారు. ఆ అవార్డులు నల్లగొండ జిల్లాకు కూడా తెచ్చే విధంగా ఉద్యోగులందరినీ కలుపుకొని పోయి నిబద్ధతతో, పట్టుదలతో పని చేస్తామన్నారు. గతంలో నల్లగొండ జిల్లాలో పనిచేసిన సమయంలో 2020 అక్టోబర్ నెలలో నల్లగొండ పల్లె ముచ్చట్లు అనే యూట్యూబ్ ఛానల్ ని ప్రారంభించామన్నారు. అందులో సర్ఫ్ యాక్టివిటీస్, మహిళా సంఘాలకు సంబంధించిన విషయాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల వివరాలను తెలియజేశామని తెలిపారు. ధాన్యం కొనుగోలు లో అక్రమాలు జరగకుండా రైతులు ఇబ్బంది పడకుండా ధాన్యాన్ని ఏ విధంగా విక్రయించాలో రైతులకు వివరించడం జరిగిందన్నారు. తిరిగి ఆ యూట్యూబ్ ఛానల్ ని త్వరలోనే ప్రారంభిస్తాం.

ఏపీడీ టు పీడీ

నల్లగొండ జిల్లా కనగల్ మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన ఎర్రబెల్లి శేఖర్ రెడ్డి జిల్లా ఏపిడిగా 2007 నవంబర్ నుండి 2009 ఫిబ్రవరి వరకు బాధ్యతలు నిర్వర్తించారు. అనంతరం 2009 ఫిబ్రవరి నుండి 2012 ఏప్రిల్ వరకు అడిషనల్ పీడీగా బాధ్యతల నిర్వహణ. అనంతరం కమిషనర్ రేట్ గ్రామీణ అభివృద్ధి శాఖ కు బదిలీపై వెళ్లారు. మార్చి 2015 లో వరంగల్ పీడీగా బాధ్యతల నిర్వహణ, తిరిగి 2018 అక్టోబర్ నుండి 2021 జూన్ వరకు నల్లగొండ డీఆర్‌డీఏ పీడీగా విధులు. ఆ తర్వాత కమిషనరేట్ ఆఫ్ అగ్రికల్చర్ కు డిప్యూటీ డైరెక్టర్ గా బదిలీపై వెళ్లి తిరిగి ప్రభుత్వ బదిలీలలో భాగంగా నేడు నల్లగొండ పీడీగా బాధ్యతలు స్వీకరించారు.



సుంకెనపల్లికి బస్సు నడుపాలని వినతి

నవతెలంగాణ- చిట్యాల

మండలంలోని సుంకెనపల్లి గ్రామం మీదుగా గతంలో నడిచిన ఆర్టీసీ బస్సు సర్వీసును తిరిగి పునరుద్ధరించాలని కోరుతూ ఆ గ్రామానికి చెందిన యువకుల ఆధ్వర్యంలో చేపట్టిన సంతకాల సేకరణ పత్రాలను శుక్రవారం నార్కట్‌పల్లి ఆర్టీసీ డిపో మేనేజర్ చారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆ గ్రామ యువకులు మాట్లాడుతూ బస్సు సర్వీసు లేక గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నామన్నారు. వెంటనే బస్సును పునరుద్ధరించి రవాణా సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతరాజు రవీంధర్, గుడ్డేటి శ్రీశైలం, బీమీడి మహేందర్రెడ్డి, గడ్డమీది శంకరయ్య, పోల్లేపల్లి శేఖర్, భాషమల్ల విష్ణు, ముస్కు నర్సింహ్మా ముస్కు రాకేష్, యాకారి శశాంక్ పాల్గొన్నారు.

మొక్కల పెంపకంతోనే జీవులకు మనుగడ

- ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్
- రుణమాఫీ పత్రాలు పంపిణీ

నవతెలంగాణ -కొండమల్లేపల్లి



మొక్కల పెంపకం తోనే జీవుల మనుగడ కొనసాగుతుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం కొండమల్లేపల్లి పట్టణంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం నందు స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటి నీళ్ల పోశారు. అనంతరం పట్టణంలోని రైతు సహకార సంఘం భవనం నందు రుణమాఫీ పొందిన రైతులకు రుణమాఫీ పత్రాలను పంపిణీ చేశారు. అదేవిధంగా మండల పరిధిలోని పెండ్లిపాకల ప్రాజెక్టు గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు మొక్కలు నాటి నీళ్ల పోసి మొక్కలను పెంచాలన్నారు. ప్రాజెక్టు కింద సాగు చేసే రైతులందరూ కూడా నీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నరసింహ, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దూదిపాల శ్రీధర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ దూదిపాల వేణుధర్ రెడ్డి, నాయిని మాధవరెడ్డి, సిరాజ్ ఖాన్, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరు వేమన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, పసునూరి యుగంధర్ రెడ్డి, బొడ్డుపల్లి సైదులు, ఎంపీడీవో రామ్ రెడ్డి, ఇరిగేషన్ డి. ఈ రమేష్ ,ఏఈ భాస్కర్ ,డాక్టర్. ఉషారాణి, డిప్యూటీ తహసీల్దార్ ప్రశాంత్, ఈవో డాక్ నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

మూతబడుతున్న ప్రభుత్వ పాఠశాలలు

నవతెలంగాణ-నాంపల్లి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలోనూ మూతబడిన ప్రభుత్వ పాఠశాలలను కూడా తెరిపించి పేద విద్యార్థులకు మంచి విద్యను అందించాలని చెబుతున్నా మండలంలో ప్రతి సంవత్సరం మూతబడుతున్న ప్రభుత్వ పాఠశాలల సంఖ్య పెరుగుతూ వస్తోంది. ఆరేండ్లలో నాంపల్లి మండలంలోని ఉప్పరిగూడెం, లక్ష్మణాపురం, రాయకుంట తండా, ఫన్ని తండా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు, రాందాస్ తండా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు లేరు అనే కారణంతో మూసివేశారు. గతేడాది బండ తిమ్మాపురం గ్రామపంచాయతీ పరిధిలోని పగిడిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను అధికారులు మూతవేశారు. తాజాగా ఈ సంవత్సరం ఫకీర్ పురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మూత వేసి అక్కడి ఉపాధ్యాయుడిని మౌఖిక ఆదేశాలపై రేవల్లి పాఠశాలకు పంపించారు. గతేడాది సుమారు 15 మంది విద్యార్థులు, ఇద్దరు ఉపాధ్యాయులతో ఫకీర్ పురం పాఠశాల కొనసాగగా ఈ సంవత్సరం ఒక ఉపాధ్యాయుడు బదిలీపై వెళ్లడంతో మరొక ఉపాధ్యాయుడు అనారోగ్య కారణాలతో పాఠశాలకు రాకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాల పై నమ్మకం సన్నగిల్లి తమ పిల్లలను ప్రయివేటు పాఠశాలలకు పంపించారని గ్రామస్తులు పేర్కొన్నారు. పాఠశాల నిర్వహణకు అన్ని రకాల సదుపాయాలు ఉన్నాయని ఈ సంవత్సరం కూడా పాఠశాలకు ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా నిధులు కేటాయించి పాఠశాలకు మౌలిక సదుపాయాలు కల్పించినప్పటికీ కేవలం కొందరు అధికారుల నిర్లక్ష్యం వల్లనే పాఠశాల మూతపడిందని పలువురు విమర్శిస్తున్నారు.

సరిగా చెప్పకపోవడంతోనే ప్రయివేటుకు పంపిస్తున్నా
ముదిగొండ అశోక్, విద్యార్థి తండ్రి ,ఫకీపురం

పోయిన సంవత్సరం నా కొడుకు ఫకీపురం పాఠశాలలో నాలుగో తరగతి చదువుకున్నాడు. నాకు ఒక్కడే కొడుకు దూరంగా పంపించి చదివించడం ఇష్టం లేకపోయినా మా గ్రామంలో సరిగా చదువు చెప్పకపోవడం వల్ల ఈ సంవత్సరం దేవరకొండ ప్రభుత్వ హాస్టల్లో ఉంచి చదివిస్తున్నాను. పోయిన సంవత్సరం మా ఊరి టీచర్లు సరిగా చదువు చెప్పకుండా మీ వాడు చదవడంలేదని మాకే చెప్పేవారు. టీచర్లు సరిగా చదువు చెప్పకపోవడం వల్లనే తల్లిదండ్రులు అందరూ వాళ్ల పిల్లలను ప్రయివేటు పాఠశాలలకు పంపిస్తున్నారు. ఇప్పటికైనా చదువు చెప్పే టీచర్లను నియమిస్తే మా పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపడానికి సిద్ధంగా ఉన్నాం.

ఒక్క విద్యార్థికూడా రావడంలేదు : గురువారావు, మండల విద్యాధికారి

పాఠశాలకు ఒక్క విద్యార్థి కూడా రాకపోవడంతో అక్కడి



ఉపాధ్యాయుడిని డిప్యూటేషన్ పై వేరే పాఠశాలకు పంపించడం జరిగింది. ఈ విద్యా సంవత్సరం పాఠశాలను తెరిపించడం సాధ్యపడకపోవచ్చు కానీ వచ్చే విద్యా సంవత్సరం విద్యార్థులను గ్రామస్తుల సహకారంతో చేర్పించి తప్పకుండా పాఠశాలను తెరిపించి ప్రయత్నం చేస్తాం.

2
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
శనివారం | ఆగస్టు 10, 2024 | www.navatelangana.com



ఆనాటి ప్రేమ కనుమరుగైపోతున్నది

నవతెలంగాణ-మఠంపల్లి

ఆనాటి ప్రేమగల పెద్దరికం కనుమరుగైపోతుంది. బహుదూరపు బాటసారై పయనం ముగుస్తున్నది. జ్ఞాపకాల మూట వదిలి బాటపట్టి పోతుంది. తెల్లని వస్త్రధారణతో స్వచ్ఛమైన మనసుతో మధురమైన ప్రేమతో అందరి పట్ల అనురాగంతో విలువలతో కూడిన బ్రతుకును సాగించిన మన ముందు నెమ్మదిగా చేజారిపోతుంది. వయోభారంతో మనల్ని వదిలిపోతుంది. హుందాతనపు మీసకట్టు, రాజహంసపు పంచకట్టు, శ్రమనే నమ్ముకుని ఎక్కిన బ్రతుకు మెట్టు, తలతెగినా మాట తప్పని నీతి, ఇబ్బందులు ఎన్ని ఎదురైనా వెరవని ధైర్యం, నిజాయితీకి మారుపేరుగా నిలిచిన, ఆనాటి మన పెద్దతరాన్ని, కొందరు వృద్ధాశ్రమంలో వదిలేస్తున్నారు. నాటితరం వారిబాధలు చూస్తుంటే హృదయం బరువెక్కుతుంది. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, కష్టాలు ఎదురైనా సామరస్యంగా కలిసిమెలిసి కష్టాన్ని పంచుకునేవారు. నేటిమనతరం ఎవరికివారు ఏమునాతీరుగా పక్కవాడిని పట్టించుకోకుండా పోతున్న రోజులు అంటూ వృద్ధులు చర్చించుకుంటున్నారు.

విద్యను మించిన వెలుతురు లేదు

- బాలల పరిరక్షణ విభాగం జిల్లా కౌన్సిలర్ శోభారాణి



నవతెలంగాణ-తుంగతుర్తి

విద్యను మించిన వెలుతురు కిరణం మరొకటి లేదని, విద్యతో విద్యార్థి అనుకున్న లక్ష్యం సాధించవచ్చు అని బాలల పరిరక్షణ విభాగం జిల్లా కౌన్సిలర్ శోభారాణి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలోని విద్యార్థులకు పిల్లల చట్టాలు వారి సమస్యలపై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. సమాజంలో ప్రతి విద్యార్థి భవిష్యత్తుపై లక్ష్యంతో చదువుకోవాలన్నారు. అనంతరం పాఠశాల ఎస్ఓ మౌనిక మాట్లాడారు. పాఠశాలదశలో తీసుకునే నిర్ణయాలే జీవితంలో పునాదుల్లా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు శారద, రమాదేవి, కవిత, వసంత పాల్గొన్నారు.

పల్లెలపై పట్టింపేది.. ?

- నిధులు రాక జీపీల నిర్వహణ అస్తవ్యస్తం
- స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమానికి నిధులు నిల్
- బిల్లులు తర్వాత ఇస్తామంటున్న పైఅధికారులు
- అష్టకష్టాలు పడుతున్న కార్యదర్శులు



నవతెలంగాణ-పెన్‌పహాడ్

గ్రామ పంచాయతీలకు నిధులు రాక కార్యదర్శులు అష్టకష్టాలు పడుతున్నారు. కార్మికులకు సకాలంలో జీతాలు అందక నిరసన బాట పట్టడం ఒకపక్క అయితే.. మరోపక్క చెత్త తరలించేందుకు ట్రాక్టర్లలో డీజిల్ పోయలేక మరోపక్క శానిటేషన్ పిచికారి చేయక పైనుండి అధికారుల ఒత్తిడితో కార్యదర్శుల జీవితం వర్ణనాతీతంగా తయారైంది. వర్షాకాలం నేపథ్యంలో మొక్కలు గడ్డి ఏపుగా పెరిగి చెత్తంతా జమయ్యి పల్లెల్లో దోమలు పెరిగే అవకాశం ఉంది. గ్రామాల అభివృద్ధికి సరిపడా నిధులను సమకూర్చి పల్లెల్లో ఆరోగ్య వాతావరణం కల్పించేలా పంచాయతీరాజ్ శాఖ చర్యలు తీసుకోవాలని పలువురు కార్యదర్శులు కోరుతున్నారు. సర్పంచుల పదవీకాలం పూర్తయిన నాటి నుంచి పంచాయతీలకు కష్టాలు మొదలయ్యాయి. పంచాయతీని కార్మికులతో పాటు సర్పంచులు తమకు రావలసిన పెండింగ్ వేతనాలు బకాయిల కోసం ప్రభుత్వానికి మొర పెట్టుకుంటున్నారు. అయినా అవేమీ పట్టించుకోని ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి నిధులు ఇవ్వకుండానే పనులు చేయాలని పంచాయతీరాజ్ శాఖకు ఆదేశాలు జారీ చేస్తుంది. దీంతో కింది స్థాయిలో ఉన్న కార్యదర్శులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. మరోపక్క గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ సమస్య జటిలమైంది. పల్లెల్లో ఏ అభివృద్ధి చేపట్టాలన్న కార్యదర్శులు గ్రామ ఆదాయాన్ని నమ్ముకొని పనులు చేయాలి. గతంలో రాష్ట్ర ప్రభుత్వం నిధులను నిలిపివేసినా, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతో సర్పంచ్ కార్యదర్శులు పంచాయతీని నెట్టుకొచ్చేవారు. ప్రస్తుతం సర్పంచ్ల పదవీకాలం ముగిసి 8 నెలలు కావస్తుండడంతో మార్చి నెల నుంచి కేంద్రం కూడా నిధులు ఇవ్వడం ఆపేసింది. దీంతో ఖర్చులు ఎక్కువ ఆదాయం తక్కువ కావడంతో అభివృద్ధిని గాడిలో పెట్టడం కార్యదర్శులకు సవాల్ గా మారింది. పంచాయతీల్లో ఏటా వచ్చే ఆదాయం రెండు మూడు నెలలకు కూడా సరిపోవడం లేదని కార్యదర్శులు వాపోతుంటే, జేబులో నుంచి పెట్టుకోవాలని ఒత్తిడి పెంచడం గమనార్హం.

స్వచ్ఛదనం- పచ్చదనంకు నిధులు నిల్..

సర్పంచుల పదవీకాలం ముగిసినప్పటి నుంచి కార్యదర్శులు గ్రామాభివృద్ధికి తమ జేబులో నుంచి పెట్టుకుంటూ వస్తున్నారు. సర్పంచులు ఉన్నంతసేపు వారే పెట్టుబడి పెట్టి పల్లెలను ప్రగతిపదాన నడిపించారు. అలా తాము పెట్టిన సొమ్ములను తిరిగి ఇవ్వలేదని సర్పంచులు పని చేయించుకుంటూ పైసలు ఇస్తలేరని పంచాయతీ కార్యదర్శులు వివిధ రూపాల్లో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఇవన్నీ తెలిసిన ప్రభుత్వం మాత్రం ఎలాంటి బడ్జెట్‌ను విడుదల చేయకుండా కొత్తగా స్వచ్ఛదనం-పచ్ఛదనం పథకాన్ని తీసుకొచ్చి కార్యదర్శులపై ఒత్తిడిని పెంచింది. ఐదు రోజుల కార్యక్రమాన్ని రూపొందించి ఒక్క పైసా విడుదల చేయకుండా కార్యదర్శులను మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నట్టు విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. కార్యదర్శులు సైతం చేసేదేమీ లేక పల్లెల్లో నలుగురిని కలుపుకొని తూతూ మంత్రంగా కార్యక్రమాన్ని నిర్వహించి ఐదు రోజుల కార్యక్రమన్ని మమ అనిపిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం పైసలు ఇవ్వకపోతే పాపం కార్యదర్శులు మాత్రం ఏం చేస్తారని ప్రజలు సానుభూతి వ్యక్తం చేస్తున్నారు. ఇక మాజీ సర్పంచులేమో తమ బిల్లులు చెల్లించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుండడంతో తాము అప్పులు తెచ్చిన చోట వడ్డీలు పెరుగుతున్నాయని వాపోతున్నారు.

ముందు పెట్టండి తర్వాత వస్తాయి..

8 నెలల నుంచి చిన్న చిన్న అవసరాలకు కార్యదర్శులు వారి జేబుల్లో నుంచి డబ్బులు పెట్టుకుంటూ ఆర్థికంగా చతికిలబడుతూ వస్తున్నారు. కానీ పనులు చేసేందుకు మాత్రం పైసలు లేవు మీరే జేబుల్లో నుంచి పెట్టండి తరువాత మీ అకౌంట్ కు జమ చేస్తామని ఉన్నంత అధికారులు ఆదేశాలిస్తుండటంతో కార్యదర్శుల పరిస్థితి మూలిగే నక్క మీద తాటికాయ చందంగా మారింది. స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమానికి ముందు జిల్లా పంచాయతీ అధికారి నిర్వహించిన జూన్ మీటింగులో పలువురు కార్యదర్శులు తమ బాధలను విన్నవించుకున్నప్పటికీ తాను చేసేదేమి లేదని దాటేసినట్లుగా సమాచారం. జిల్లా పంచాయతీ అధికారి నుంచే సరైన మద్దతు లేనప్పుడు తమకు దిక్కు ఎవరని కార్యదర్శులు ఆందోళన చెందుతున్నారు.



నికార్సైన కమ్యూనిస్టు బిక్కి పుల్లయ్య

- పుల్లయ్య జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలి
- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు



నవతెలంగాణ-నూతనకల్

నికార్సైన కమ్యూనిస్టుగా జీవించిన బిక్కి పుల్లయ్య జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా నూతనకల్ మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు బిక్కి పుల్లయ్య అంతిమ యాత్రలో, గ్రామంలో నిర్వహించిన సంతాప సభలో పాల్గొని మాట్లాడారు. బిక్కి పుల్లయ్య సామాన్య గీత కార్మిక కుటుంబంలో జన్మించి తన జీవితాంతం నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేశారని అన్నారు. అక్షరజ్ఞానం లేకున్నా పార్టీ నిర్ణయాలను, విధానాలను తూచా తప్పకుండా అమలు చేశారని అన్నారు. గ్రామంలో శత్రువుల దాడులను ఎదుర్కొని ఎర్ర జెండాను నిలబెట్టడంలో ప్రముఖ పాత్ర పోషించారని గుర్తు చేశారు. వృద్ధాప్యంలోనూ చురుకుగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ వారి కుటుంబాన్ని కుమారులను, బిడ్డలను, అల్లుళ్లను ఉద్యమానికి అంకితం చేశారని తెలిపారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ పుల్లయ్య నీతి, నిజాయితీగా పనిచేస్తూ గ్రామంలో వచ్చిన ప్రజా సమస్యలను నిక్కచ్చిగా మాట్లాడి వాటిని సామరస్యంగా పరిష్కరించడంలో తనదైన శైలిలో అతను చేసిన కృషి మరువలేనిదని అన్నారు. గ్రామంలో ఎన్నో ప్రలోభాలకు గురై పార్టీలు మారుతున్న ఈరోజుల్లో తాను నమ్మిన సిద్ధాంతానికి నిలబడ్డాడని అన్నారు. అనంతరం గ్రామంలో పెద్దఎత్తున కవులు కళాకారులు, డప్పు చప్పులతో అంతిమయాత్ర నిర్వహించారు. ఈ అంతిమయాత్రలో కళాకారులు పాడిన విప్లవ గేయాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సంతాప సభలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం.వి రమణ, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం, బుర్ర శ్రీనివాస్, మండల కమిటీ సభ్యులు బొజ్జ శ్రీనివాస్, తొట్ల లింగయ్య, గజ్జల శ్రీనివాస్ రెడ్డి, అల్లిపురం సంజీవరెడ్డి, బత్తుల సుధాకర్ బిక్కి పుల్లయ్య కుమారులు గురువయ్య, ఓంకార్, కుటుంబ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలయాలకు పూర్వ వైభవం తీసుకొస్తాం

- ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి



నవతెలంగాణ-కోదాదరూరల్

ఆలయాలకు పూర్వవైభవం తీసుకొస్తామని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శుక్రవారం అనంతగిరి మండల పరిధిలోని బొజ్జగూడెం తండాలో లక్ష్మీనరసింహస్వామి దేవాలయం విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజస్తంభ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డినీ ఘనంగా సన్మానించారు. దేవాలయ కమిటీ సభ్యులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్స్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, కొండపల్లి వాసు, దేగ కొండయ్య, మండల అధ్యక్షులు ముసుగు శ్రీనివాస్ రెడ్డి ,బుర్ర పుల్లారెడ్డి, ధరావత్ సైదులు, మాజీ వైస్ ఎంపీపీ ధరావత్ రాము, శ్రీను, గ్రామస్తులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-తిరుమలగిరి

పట్టణంలోని శుభమస్తు పంక్షన్‌హాల్లో శుక్రవారం మామిడాల గ్రామానికి చెందిన ఎర్ర నరేష్- సింధూరల వివాహ వేడుకకు తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే శుభమస్తు ఏసీ పంక్షన్ హాల్లో ఏమోజు శ్రీనివాస చారి పిల్లల నూతన పట్టు వస్త్రాల అలంకరణ మహోత్సవానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, టిఆర్ఎస్ జిల్లా నాయకులు కల్లట్లపల్లి శోభన్ బాబు, మాజీ గ్రంథాలయ చైర్మన్ మోడెపు సురేందర్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కందుకూరి బాబు, నరోత్తం రెడ్డి, తెడ్డు భాస్కర్, తీగుళ్ల నాగార్జున పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి మాజీమంత్రి జగదీశ్‌రెడ్డి పరామర్శ



నవతెలంగాణ-నూతనకల్

ఇటీవల మండల కేంద్రానికి చెందిన ఆత్మకూరు మండల నమస్తే తెలంగాణ పత్రిక రిపోర్టర్ బొయిల చంద్రశేఖర్ అనారోగ్యంతో మృతి చెందాడు. శుక్రవారం మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ సభ్యులు గుంతకండ్ల జగదీశ్‌రెడ్డి తుంగతుర్తి శాసనసభ మాజీ సభ్యులు గాదరి కిషోర్ కుమార్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. వారివెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్, ఎంపీటీసీ గాడిదల రజిత లింగరాజు యాదవ్ నాయకులు సాయిల్ గౌడ్ విద్యాసాగర్ ఉన్నారు.

రైతులకు అండగా ప్రభుత్వం

- శాసన సభ్యులు మందుల సామేలు



నవతెలంగాణ-మద్దిరాల

రైతులకు అండగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉంటుందని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ అన్నారు. శుక్రవారం స్వచ్ఛదనం-పచ్ఛదనం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మొక్కలు నాటి అనంతరం మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలను అమలు చేసే దిశగా ప్రభుత్వం ముందుకు వెళతుందన్నారు. అనంతరం ముప్పై మూడు మంది కళ్యాణ లక్ష్మి లబ్ధి దారులకు చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అమీన్ సింగ్, ఎంపీడీఓ సత్యనారాయణ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ మార్తా క్రిష్ణమూర్తి, జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చిపాల సుమతీ వెంకన్న యాదవ్, మండల సేవాదళ్ అధ్యక్షుడు వల్లపు రమేష్, నాయకులు వాసి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వాసంశెట్టి వెంకట్ రెడ్డి, శ్యామ్ రెడ్డి, నలమాస ఉపేందర్, సుల్తాన్ నరేష్, దగ్గుల మల్లయ్య యాదవ్, భిక్షం నాయక్, బరపటి ఉపేందర్, కిషన్ రావు, నల్లాని సోమేశ్వర రావు పాల్గొన్నారు.

క్విట్ ఇండియా స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందాం

- సయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ మల్లు నాగార్జున రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేట

దేశ స్వాతంత్రం కోసం చేసిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో స్వీప్ కార్పొరేట్ అంటూ దేశాన్ని కాపాడుకుందామని సయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్లు మల్లు నాగార్జున రెడ్డి, మందారి డేవిడ్ కుమార్‌లు పిలుపునిచ్చారు. శుక్రవారం 1942లో క్విట్ ఇండియా నినాదం, నాగసాకిపై అమెరికా బాంబుల దాడి, ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా ఎస్‌కేయం పిలుపులో భాగంగా శుక్రవారం స్థానిక కొత్త బస్టాండ్ వద్ద నిరసన వ్యక్తం చేసి ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం బరితెగించి కార్మిక, ప్రజా, రైతు, వ్యవసాయ కార్మిక వ్యతిరేక పాలన కొనసాగిస్తుందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ వ్యక్తులకు పట్టబడుతూ దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ బడ్జెట్ రైతులకు అనుకూలంగా సవరించాలన్నారు. వ్యవసాయ పరిశోధనలకు అమెజాన్, సిస్టెంట, బేయర్‌తో, ఐసిఏఆర్ ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు దంతాల రాంబాబు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, ఏఐకేఎంఎ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శంకర్, సీఐటీయూ సీనియర్ నాయకులు కొలిశెట్టి యాదగిరిరావు, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి, జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి వీరబోయిన రవి, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలె బోయిన కిరణ్, నాయకులు జిల్లపల్లి నరసింహారావు, వేల్పుల వెంకన్నకునుకుంట్ల సైదులు,వల్లపు దాసు సాయికుమార్, భరత్, కోడి ఎల్లయ్య పాల్గొన్నారు.

రైతులు ప్రత్యామ్నాయ పంటలపై మొగ్గు చూపాలి

- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



నవతెలంగాణ-కోదాదరూరల్

రైతులు వరి పంట కంటే ఎక్కువ ఆదాయం వచ్చే ప్రత్యామ్నాయ పంటలు పండించడానికి మొగ్గు చూపాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డితో కలిసి రైతులతో సమావేశమై మాట్లాడారు. ఈ సందర్భంగా రైతు రుణమాఫీ, రైతు భరోసా,వరి పంటకు బోనస్ ఇతర ప్రభుత్వ పథకాలకు సంబంధించి రైతుల నుండి సలహాలు, సూచనలు అడిగి తెలుసుకున్నారు. మూడో విడత రుణమాఫీ నిధులు ఆగస్టు 15న విడుదల చేస్తామన్నారు. ఈ సీజన్ నుంచే సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామన్నారు. అదేవిధంగా రైతులు అధిక మోతాదులో యూరియా,పురుగు మందుల వాడకం తగ్గించాలన్నారు. పామాయిల్ తోట సాగు చేసే రైతులకు ప్రభుత్వం నుంచి 55వేల రూపాయలు సబ్సిడీని అందజేస్తున్నామని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పట్టణంలోని కట్టకొమ్ము గూడెం రోడ్డు హెలీప్యాడ్ వద్ద ల్యాండింగ్ అవుతున్న మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డితో కలిసి తుమ్మల నాగేశ్వరరావు నాగార్జున సాగర్ సుంకిశాల ప్రాజెక్టుకు హెలీ కాప్టర్ ద్వారా బయలు దేరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి,ఎర్నేని బాబు,ఆర్డీవో సూర్యనారాయణ, వ్యవసాయ అధికారి రజిని,ఇర్ల సీతారాం రెడ్డి, బచ్చు అశోక్, ముస్తఫా,బాగ్దాద్, శేషు, శమి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎంపీడీఓను సస్పెండ్ చేయాలని నిరసన



నవతెలంగాణ-చింతలపాలెం

ఎంపీడీఓ పవన్‌కుమార్‌ను సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ చింతలపాలెం మండల నాయకులు మండల ప్రజాపరిషత్తు కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చింతలపాలెం మండలం ఎంపీడీఓ తుమ్మల పవన్ కుమార్ హద్దులు మీరి మండలాల్లోని డిఎంఎఫ్టి నిధులు ప్రతి గ్రామ పంచాయతీకి రూ.5 లక్షల చొప్పున మంజూరు అయ్యాయని, ఇట్టి నిధులకు సంబంధించి జరిగిన పనులలో రూ.2 లక్షలు ఇవ్వాలని పని చేపట్టిన గ్రామాల కాంట్రాక్టర్‌లను డిమాండ్ చేశారని, ఇవ్వని పక్షంలో చెక్కులు చెల్లుబాటు కాకుండా చేస్తానని, బిల్లులకు సంబంధించిన పేపర్లపై అమౌంట్ మొత్తాన్ని కొట్టి వేసి, రౌండప్ చేసి చెల్లుబాటు కాకుండా చేశారని ఆరోపించారు. కావున అతన్ని వెంటనే సస్పెండ్ చేయాలని కార్యాలయంలో నిరసన వ్యక్తం చేశారు. దీనిపై గతంలో కలెక్టర్‌కు వినతి అందించామని, ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

బెదిరింపులకు గురి చేసి సంతకాలు చేయమన్నారు: ఎంపీడీఓ పవన్ కుమార్



గురువారం మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో జరిగిన ఘటనపై స్పందిస్తూ కాంగ్రెసు నాయకుల మంటు బిల్లులపై సంతకాలు చేయాలని, మెజర్‌మెంట్ లేకుండా సంతకం చేయడం కుదరదని అనే సరికి నన్ను బెదిరింపులకు గురి చేస్తూ చివరకు సంతకాలు చేయించుకుని వెళ్లారు. వారికి గ్రామపంచాయతీ కార్యదర్శులు సపోర్టు చేశారు. ఆయా గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యదర్శులు సమయానికి అందుబాటులో ఉండరని, రికార్డులు సరిగా లేవని, రికార్డులు ఎందుకు చూపడం లేదని అడిగితే నాపై కోపంతో గతంలో కలెక్టర్‌కి కంప్లైంట్ ఇచ్చారు.

చిన్న విషయాలకే నోటీసులు జారీ చేస్తున్నారు: కార్యదర్శులు

చిన్న చిన్న విషయాలకే మెమోలు, షోకాజ్ నోటీసులు జారీ చేస్తూ, తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నారని, కార్యదర్శులు వాపోతున్నారు. అనారోగ్యంతో ఉన్నా హాజరు కావాల్సిందేనని హుకుం జారీ చేస్తున్నారని, అనారోగ్యంతో విధులు ఎలా నిర్వహించాలని, మేము విధులకు హాజరైనప్పటికి నిత్యం వేధింపులకు గురి చేస్తున్నారని, మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో స్టేషనరీ ఖర్చుల కొరకు తమ దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

మొక్కలే జీవకోటి మనుగడకు మూలాధారం

- తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామేలు



నవతెలంగాణ-నూతనకల్

మొక్కలే జీవకోటి మునగడకు మూలాధారమని తుంగతుర్తి శాసనసభ సభ్యులు మందుల సామెల్ అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛదనం- పచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి నీరు పోశారు. అనంతరం మండల తాసిల్దార్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి పథకం 60 మంది లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేసే చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ కలలు కన్నా పరిపాలన ప్రజలకు అందుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి పిఏసిఎస్ చైర్పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి తాసిల్దార్ శ్రీనివాసరావు మండల ప్రత్యేక అధికారి బాలు,ఎంపీడీవో సునీత, మండల వైద్యాధికారిణి ఆశ్రితా రెడ్డి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ చరణ్ నాయక్ ఎంపీఓ శశికళ ఆర్ఐ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి నాయకులు చురకంటి చంద్రారెడ్డి పగిళ్ల అశోక్ రెడ్డి కట్ట మల్లారెడ్డి పసుల అశోక్ యాదవ్ సాబదీ వాసుదేవరెడ్డి పాల్వాయి నాగరాజు దరిపల్లి వీరన్న రెవిన్యూ సిబ్బంది ఆరోగ్య సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

టీబీ వ్యాధి అంతం అందరి బాధ్యత



నవతెలంగాణ-పెన్ పహాడ్

టీబీ వ్యాధి అంతం అందరి బాధ్యత అని హెచ్‌ఈఓ శ్రీనివాసులు అన్నారు. మండల పరిధిలోని ధర్మపురం గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన టీబీ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. గ్రామంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలికంగా దగ్గు, జ్వరం, బరువు తగ్గిపోవడం, తెమడతో రక్తం పడటం, ఆకలి మందగించటం వంటి వారిని గుర్తించి టీబీ పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. టీబీ రహిత సమాజం కొరకు అందరూ కృషి చేయాలని కోరారు. అంతకుముందు గ్రామంలో డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్న బాలుడు చరణ్ తేజను ఎంపీఓ సంజీవ్ తో కలిసి పరిశీలించి, వ్యాధిగ్రస్తుని ఇంటిచుట్టూ దోమల నివారణకు ద్రావణం పిచికారి చేపించారు. సాయంత్రం గ్రామంలో దోమల పొగ కొట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మునీర్, సీనియర్ టిబి సూపర్వైజర్ ఫ్రెన్సి, ఎంఎల్ హెచ్పీ ఝాన్సి, హెల్త్ అసిస్టెంట్ సరిత, మనెమ్మ, ఆశాలు సుమలత, రజిని, గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో తనిఖీ



- నవతెలంగాణ వార్తకు స్పందన

నవతెలంగాణ-కోదాదరూరల్

యర్రవరం సొసైటీలో గోల్మాల్ అనే వార్త ఈనెల 4వ తేదీన ప్రచురితమైనది వార్తకు స్పందించిన అధికారులు మండల పరిధిలోని యర్రవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా సహకార సంఘ పరిధిలో సుమారు 66 మంది రైతులకు రుణాలు మాఫీ కాకపోవడంతో ఈనెల 7వ తేదీన డిసిఓ పద్మ సహకార సంఘానికి 66 మంది పేర్లు సాఫ్ట్వేర్ నందు నమోదు చేయకుండా నిర్లక్ష్యం వహించిన కంప్యూటర్ ఆపరేటర్, సంఘ కార్యదర్శి పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా అసిస్టెంట్ రిజిస్టర్ కృష్ణకు, చైర్మన్ కు ఆదేశాలు జారీ చేశారు. డీసీఓ పద్మ ఆదేశానుసారం యర్రవరం గ్రామ సహకార సంఘంలో చైర్మెన్ నలజాలా శ్రీనివాసరావు సంఘ సభ్యులు 8మంది తో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిల్లా అసిస్టెంట్ రిజిస్టర్ కృష్ణ పాల్గొన్నారు. కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఈనెల 30వ తేదీ వరకు 66 మంది రైతులందరికీ రుణమాఫీ జరిగే విధంగా చూడాలని, లేనిచో ఇద్దరిని విధులనుంచి తొలగిస్తామని కమిటీ సభ్యులు కలిసి తీర్మానం చేశారు. అనంతరం జిల్లా అసిస్టెంట్ రిజిస్టర్ కృష్ణ మాట్లాడుతూ సహకార సంఘ సభ్యులు ఏ విధంగా అయితే తీర్మానం చేస్తారో దానిని పై అధికారుల దృష్టికి తీసుకుని వెళతానని తెలిపారు. వారి వెంట డైరెక్టర్లు పాల్గొన్నారు.

'నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలి'

నవతెలంగాణ-పెన్ పహాడ్

నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాలని మండల ప్రత్యేక అధికారి రాములు అన్నారు. స్వచ్ఛదనం పచ్ఛదనం కార్యక్రమంలో ఐదవ రోజులో భాగంగా మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం గ్రామంలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పచ్ఛదనం పెంపొందించి ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో వెంకటేశ్వరరావు, ఏపీఓ రావు, ఏపీఎం అజయ్ నాయక్ పాల్గొన్నారు.

మట్టి గణపతిని వాడుదాం..పర్యావరణాన్ని పరిరక్షిద్దాం
నవతెలంగాణ-భువనగిరి

మట్టితో తయారుచేసిన గణపతిని పూజించి పర్యావరణాన్ని పరిరక్షిద్దామని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ప్రాజెక్టు అధికారి కొండూరు సత్తయ్య విజ్ఞప్తి చేశారు.శుక్రవారం భువనగిరి బీఈడీ కళాశాల టాన్‌ఫోల్డ్ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు మట్టితో గణపతిని తయారు చేసే విధానాన్ని వారికి నేర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి గణపతుల వల్ల పర్యావరణంతో పాటు చెరువులు, జీవజాలం సంరక్షించబడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ ఎం.నిరంజన్ రెడ్డి, ప్రిన్సిపాల్ జహంగీర్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



నవతెలంగాణ
3
యాదాద్రి భువనగిరి
శనివారం | ఆగస్టు 10, 2024 | www.navatelangana.com

ఆర్థికసాయం అందజేత
నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట శుక్రవారం నలవెళి మల్లమ్మ మృతి చెందగా పీఏసీఎస్ డైరెక్టర్, యాదగిరిగుట్ట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యేమాల ఏలెందర్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ప్రకాష్ ఆధ్వర్యంలో మండల నాయకులు కళ్లెం జహంగీర్ రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉస్మాన్,ఎల్లయ్య, బాలరాజు, యాకుబ్, నాగరాజు, నర్సింహులు, హరిబాబు, శ్రీశైలం, పాండు తదితరులు పాల్గొన్నారు.



క్విట్‌ఇండియా ఉద్యమస్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో మోడీ ప్రభుత్వ కార్మిక, రైతు వ్యతిరేక విధానాలపై పోరాటాలకు సిద్ధం కావాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజ్ గౌడ్,ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి యండీ ఇమ్రాన్,సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం పిలుపునిచ్చారు.శుక్రవారం స్థానిక ప్రిన్స్‌చౌరస్తా వద్ద జాయింట్ ప్లాట్ ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్లు, సంయుక్త కిసాన్ మోర్చ ఆలిండియా కమిటీల పిలుపుమేరకు సీఐటీయూ,ఏఐటీయూసీ, రైతుసంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, కార్మిక,ప్రజావ్యతిరేక బడ్జెట్‌ను నిరసిస్తూ నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దేశాన్ని కాపాడుకుందాం బ్రిటిష్ వాళ్లను దేశం తరిమి కొడుదాం అని ఆగస్టు 9న 1942లో "క్విట్ ఇండియా' అని పిలిపిస్తే, నేడు నరేంద్రమోడీ స్వదేశీ ముసుగులో దేశసంపదను కార్పొరేట్లకు దోచి పెడుతున్నారని విమర్శించారు. విదేశీ కార్పొరేట్ కంపెనీలకు ఎర్ర తివాచీపరిచి స్వాగతం పలుకుతున్నారని విమర్శించారు.కేంద్రంలో మూడవసారి అధికారం చేపట్టిన వెంటనే బీజేపీ ప్రభుత్వం తన నయా ఉదారవాద సంస్కరణలు చేపట్టిందన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 48 లక్షల 21 వేల కోట్ల బడ్జెట్లో అత్యంత కీలకమైన వ్యవసాయ, పారిశ్రామికరంగానికి ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దాసరి పాండు,సహాయకార్యదర్శి మాయకృష్ణ, రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి,ఏఐటీయూసీ నాయకులు గనబోయినవెంకటేష్, సామల శోభన్‌బాబు, నాయకులు సామలభాస్కర్, లక్ష్మయ్య పాల్గొన్నారు.


భువనగిరిలో...


రామన్నపేటలో...


ఆలేరులో..

ఆలేరుటౌన్: కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాలను విడనాడి వ్యవసాయరంగాన్ని, రైతాంగాన్ని కాపాడేందుకు చర్యలు చేపట్టాలని, సంయుక్త కిసాన్ మోర్చా ఎస్‌కేఎం నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో రైల్వే గేట్ సమీపంలో కార్పొరేటు లూటర్స్ క్విట్ ఇండియా నిరసన తెలియజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మంగ నర్సింహులు, ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్దన్, ఐఎఫ్‌టీయూ నాయకులు గడ్డం నాగరాజు, ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేష్ మాట్లాడారు.ఇటీవల కేంద్ర ప్రభుత్వము బడ్జెట్లో రైతులను వ్యవసాయ రంగాన్ని పూర్తిగా మోసం చేసిందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో కళ్లెపు అడివయ్య, ఇక్కిరిసహదేవ్, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు సీహెచ్.రాజయ్య,ఐఎఫ్‌టీయూ జిల్లాఅధ్యక్షులు పి.సుదర్శన్,సిహెచ్.కొమురయ్య, పోతు ప్రవీణ్, చౌడబోయిన పరుశరాములు,పిక్క గణేష్ , సత్యారాజయ్య , తెడ్డు ఆంజనేయులు, బొడ్డుఆంజనేయులు,పంజాల మురళి ,ఎలగందుల సిద్దులు, ఈక్కిరికుమార్, కుర్రి సత్యనారాయణ, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : వ్యవసాయరంగాన్ని కార్పోరేట్లకు కట్టబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందని, అలాంటి చర్య మానుకుని బడ్జెట్‌లో వ్యవసాయానికి కేటాయింపులు పెంచి సవరించాలని రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి డిమాండ్ చేశారు.మండలకేంద్రంలోని సుభాష్ సెంటర్‌లో రైతుసంఘం, వ్యవసాయకార్మికసంఘం, సీఐటీయూ కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షులు జల్లల పెంటయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గొరిగె సోములు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశ్, రైతుసంఘం మండల అధ్యక్ష,కార్యదర్శులు గన్నెబోయిన విజయభాస్కర్, బోయినిఆనంద్, గాదెనరేందర్, బల్గూరి అంజయ్య, నాగటి ఉపేందర్, ఎండి.రషీద్, శానగొండ వెంకటేశ్వర్లు, గోగు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

సబ్బండవర్గాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-ఆత్మకూరుఎం

రాష్ట్రంలోని సబ్బండవర్గాల అభివృద్ధి కోసం సంక్షేమ పథకాలను అమలు చేస్తూ సబ్బండ వర్గాల అభివృద్ధిధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు.శుక్రవారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మండలంలోని వివిధ గ్రామాల్లో ఆయన మొక్కలు నాటారు.మండలకేంద్రంలో ఎల్లమ్మగుడి సమీపంలో వాటర్‌ప్లాంట్ ను ప్రారంభించారు.నాయినిబ్రాహ్మణుల సంఘం మండల భవన నిర్మాణానికి, మండలంలోని రాయిపల్లి గ్రామంలో గౌడసంఘం నూతన భవనానికి, సారగండ్లగూడెం గ్రామంలో సీసీరోడ్ల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. కాప్రాయపల్లిగ్రామంలోని శివాంజనేయ దేవాలయంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేకపూజలను నిర్వహించారు. మండల కేంద్రంలోని వివిధ పార్టీలకు చెందిన పలువురు ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువాకప్పుకొని కాంగ్రెస్‌లో చేరారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పారిశుధ్యపనులను సక్రమంగా నిర్వహించాలన్నారు.ఆగస్టు 15వరకు రైతులకు రూ.2లక్షలవరకు రుణమాఫీప్రభుత్వం చేస్తుందన్నారు. మండలాన్ని దశలవారీగా అన్ని విధాలుగా అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండలప్రత్యేకాధికారి రాజారాం, ఎంపీడీఓ రాములు నాయక్, ఎంపీఓ పద్మావతి గ్రామపంచాయతీ కార్యదర్శి ఆనంద్‌కుమార్, పీఏసీఎస్ చైర్మెన్ జిల్లాల శేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలంగౌడ్,మాజీ జెడ్పీటీసీ నరేందర్‌గుప్తా, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, కాంగ్రెస్ మండలఅధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,నాయకులు ముద్దసాని సిద్దులు, పరకాలఅంజయ్య, ముద్దసాని అంజయ్య, రాచమల్ల సత్తయ్య, బొల్లేపల్లి శ్రీహరి, రాచమల్ల బలరాం,విట్టల్‌రెడ్డి, అంజిరెడ్డి, మల్లేశం, అనిల్ పాల్గొన్నారు.



అతి తక్కువ ధరలకే ఎలక్ట్రిక్ బైకులు

నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఆలేరు పట్టణంలో అతి తక్కువ ధరలకే ఎలక్ట్రికల్ బైకులు వినియోగదారులకు అందుబాటులో తెచ్చామని, లెమ్స్, ఈసిఓ, ఎలక్ట్రికల్ మోటార్స్ బిజినెస్ ప్రొప్రైటర్ బీబీనగర్ లక్ష్మణ్ అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో శుక్రవారం మెయిన్ రోడ్‌పై రైల్వే గేట్ సమీపంలో ఓల్డ్ మమత హాస్పిటల్ మడిగెలో నూతన షోరూంను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతి తక్కువ ధరలకే పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా మా వంతు సమాజసేవగా భావించి, ప్రతి ఒక్కరికి ఎలక్ట్రిక్ బైక్‌ను అందించాలని లక్ష్యంతో షోరూంను ప్రారంభించామన్నారు. ప్రతి బండి కొనుగోలుపై వ్యక్తి ప్రమాద బీమా రూ.లక్ష ఉచితంగా అందజేయబడుతుందన్నారు.ఫైనాన్స్ సౌకర్యం కలదన్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా ఎలక్ట్రిక్ బండిపై రూ.10వేల భారీ డిస్కౌంట్ బేసిక్ మోడల్‌బండి ఇవ్వబడుతుందన్నారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పట్టణంలోని పలువురు నూతన షో రూమ్ లాంచింగ్‌కు హాజరయ్యారు.







కేరళ వరద బాధితులకు ఆర్థికసాయం అందించాలి
నవతెలంగాణ-చౌటుప్పల్

కేరళలోని వయనాడ్ వరద బాధితులకు ఆర్థిక సహకారం అందించి ఆదుకోవాలని రైతుసంఘం రాష్ట్రకమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, చీరిక అలివేలు పిలుపునిచ్చారు. గురువారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలో వరద బాధితులకు ఆర్థికసాయం అందించాలని విరాళాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రైతుసంఘం మండల అధ్యక్షులు చీరిక సంజీవరెడ్డి, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధుకృష్ణ, ప్రజాసంఘాల నాయకులు పొట్ట శ్రీనివాస్, బోయ యాదయ్య, రాఘవరెడ్డి, యాట ముత్యాలు, బోదాసు వెంకటేశ్, ఇట్టబోయిన శేఖర్, ఆకుల ధర్మయ్య పాల్గొన్నారు.



ముత్యాలమ్మ దేవాలయ ఆర్చీ నిర్మాణపనులకు శంకుస్థాపన
నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని ముత్యాలమ్మ దేవాలయం ఆర్చీ(ముఖద్వారం) నిర్మాణ పనులకు శుక్రవారం చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖద్వారం నిర్మాణ దాత చౌటుప్పల్ మున్సిపల్ సీపీఐ(ఎం) ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్‌గౌడ్ అని తెలిపారు. లక్ష్మణ్‌గౌడ్ తండ్రి గోపగోని బుచ్చయ్యగౌడ్, లక్ష్మణ్‌గౌడ్ సతీమణి గోపగోని సుజాత జ్ఞాపకార్థంగా నిర్మిస్తున్నట్టు తెలిపారు. అనంతరం దేవాలయ అధ్యక్షులు సందగల్ల సతీశ్‌గౌడ్ మాట్లాడుతూ ముత్యాలమ్మ ఆలయ ఆర్చీ నిర్మాణానికి ముందుకు వచ్చిన దాత గోపగోని లక్ష్మణ్‌గౌడ్‌ను అభినందించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.దేవాలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలంగౌడ్, గౌడసంఘం అధ్యక్షులు చింతకింది అంజయ్యగౌడ్, కౌన్సిలర్లు సందగల్ల విజయసతీశ్, పోలోజు శ్రీధర్‌బాబు, గౌడసంఘం మాజీ అధ్యక్షులు బత్తుల లక్ష్మయ్యగౌడ్, మాజీ వార్డు సభ్యులు బత్తుల విప్లవ్‌కుమార్‌గౌడ్, లక్ష్మణ్‌గౌడ్ కుటుంబ సభ్యులు, గౌడ కులస్తులు పాల్గొన్నారు.



పోచమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠలో ప్రభుత్వ విప్
నవతెలంగాణ-బొమ్మలరామారం

మండలంలోని రామలింగంపల్లి గ్రామంలో శుక్రవారం పోచమ్మ తల్లి విగ్రహ నాభిశిల ప్రతిష్ఠ మహోత్సవం కార్యక్రమానికి ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హాజరై ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయనకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగిర్తి మల్లేశం, ఉపాధ్యక్షులు మన్నెం నరేందర్‌రెడ్డి,మాజీ ఎంపీపీ తిరుపతిరెడ్డి,మాజీ ఎంపీటీసీ హేమంత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ యంజాల కళ, మాజీ ఉపసర్పంచ్, తిరు పతిరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాంరెడ్డి, నాయకులు రాజు నాయక్, రాజేష్ పైలెట్, కృష్ణారెడ్డి, సుర్వి భిక్షపతిగౌడ్, హనుమంత్ ముదిరాజ్, ఈదులకంటి రాజిరెడ్డి, ప్రవీణ్ పాల్గొన్నారు.



నానో యూరియాప్లస్, నానో డీఏపీ వాడకంపై అవగాహన



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం కొలనుపాక రైతు వేదికలో ఇఫ్కో వారి ఆధ్వర్యంలో శుక్రవారం నానోయూరియా ప్లస్, నానో డీఏపీపై అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఇఫ్కో డిస్టిక్ మేనేజర్ సూరజ్‌కుమార్ మాట్లాడారు.యూరియా వాడడం వలన కలిగే నష్టాలను, యూరియాకు ప్రత్యామ్నాయమైన నానోయూరియాను వాడడం వల్ల కలిగే లాభాలను వివరించారు. నానో యూరియా వాడడం వలన భూసారాన్ని కాపాడుకోవడమే కాక, తక్కువ ఖర్చుతో మొక్కలకు నత్రజనిని అందించవచ్చన్నారు. నానో యూరియా, నానోడీఏపీ వాడే రైతులకు డ్రోన్ సదుపాయం కూడా కల్పిస్తున్నామని వివరించారు. ఏడిఏ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రైతులు ప్రస్తుతం ఆధునిక సాంకేతికతను అందుపుచ్చుకొని ఎరువుల వాడకంలో మెళకువలు పాటించాలని కోరారు.ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ శాస్త్రవేత్త అనిల్‌కుమార్, శాస్త్రవేత్త మమత వరి,పత్తి పంటలలో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించి రైతుల యొక్క సందేహాలను నివృత్తి చేశారు. మునారా అగ్రిటెక్ సేల్స్ ఆఫీసర్ శివ సేంద్రియ కర్బనం, ఎన్టెక్ ప్రాముఖ్యతను గురించి రైతులకు విపులంగా వివరించారు.ఈ కార్యక్రమంలో మాజీఎంపీపీ అశోక్, ఏవో దీప్తి,ఎంపీడీఓ సత్యాంజనేయప్రసాద్, సింగిల్‌విండో డైరెక్టర్ మల్లేశం, ఏఈఓలు రాకేష్, షాలిని,శివ, నాగార్జున, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, రైతుసంఘం ఉపాధ్యక్షుడు రమేష్, రైతుసంఘం సభ్యులు, గ్రామస్తులు ఇఫ్కో,మునార కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను ఘనంగా నిర్వహించాలి

- కలెక్టర్ హనుమంతు కే.జెండగే

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లు ఘనంగా నిర్వహించాలని కలెక్టరు హనుమంత్ కే.జెండగే అధికారులను ఆదేశించారు.వచ్చే ఆగస్టు 15 న భువనగిరి ప్రభుత్వ జూనియర్ కాలేజీ గ్రౌండ్‌లో నిర్వహించబోయే భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై శుక్రవారం ఆయన జిల్లా అధికారులతో సమావేశమై దిశానిర్దేశం చేశారు. పోలీస్ గౌరవ వందన స్వీకరణ, బందోబస్తు ఏర్పాట్లను నిర్వహించాలని, స్టేజ్, సీటింగ్, పి.ఎ.సిస్టమ్, తాగునీరు, పారిశుధ్య చర్యలు చేపట్టాలన్నారు.ముఖ్యఅతిథి ప్రసంగం రూపొందించాలని, పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు.ఎన్‌సీసీ క్యాడెట్ మార్చ్‌ఫాస్ట్ ఏర్పాట్లు, గ్రౌండ్‌లో మెడికల్ టీమ్‌తో ఎమర్జెన్సీ సేవలు, నిరంతరాయ విద్యుత్ సరఫరా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఉత్తమ సేవలందించే ఉద్యోగులను గుర్తించి ఉత్తమ సేవా ప్రశంసాపత్రాల కోసం ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆరుగ్యారంటీల పథకాలు, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తెలియచేసే శకటాల ఏర్పాట్లు, స్టాల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ఆస్తుల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయాన్ని విద్యుద్దీపాలతో అందంగా అలంకరించాలని ఆదేశించారు.జిల్లాస్థాయి నుండి గ్రామస్థాయి వరకు నిర్వహించే ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో ప్రోటోకాల్ నిబంధనలను జిల్లా అధికారులు కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు పి.బెన్‌షాలోమ్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె.గంగాధర్, భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్మోహన్ ప్రసాద్ పాల్గొన్నారు.



మొక్కలు మానవాళికి జీవనాధారం
నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పోచంపల్లి పురపాలక పరిధిలో పద్మశ్రీ టౌన్ షిప్ వెంచర్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. 8వ వార్డులో దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.వీరారెడ్డి , వైస్‌చైర్మెన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్లు గుండు మధు, సామల మల్లారెడ్డి, బోగభానుమతి, దేవరాయకుమార్, మోడల్ స్కూల్ విద్యార్థులు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) కార్యాలయం ప్రారంభోత్సవాన్ని జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

మహోత్సవ చరిత్ర కలిగిన వీరతెలంగాణ సాయుధ రైతంగ పోరాటంలో పిలాయిపల్లికి వన్నె తెచ్చిన గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో అమరవీరుల పేరుతో ఆ పార్టీ కార్యాలయాన్ని ఈనెల 30వ తేదీన ప్రారంభించినట్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ తెలిపారు. శుక్రవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో పిలాయపల్లి గ్రామంలో మండల కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు.అనంతరం కార్యాలయం ప్రారంభోత్సవానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.వీర తెలంగాణ సాయుధ రైతన్న పోరాటంలో పిల్లాయపల్లి గ్రామంలో అమరులైన అమరవీరుల పేరున గ్రామంలో పార్టీ కార్యాలయాన్ని నిర్మించినట్టు తెలిపారు.కార్యాలయాన్ని 30వ తేదీన ప్రారంభిస్తున్నట్లు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం,కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు,జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ హాజరవుతున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రారంభోత్సవాన్ని జయప్రదం చేసి బహిరంగ సభలో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శి సభ్యులు రామచంద్రారెడ్డి, విష్ణు, బుచ్చిరెడ్డి, జ్యోతి, మధు, మండల కమిటీ సభ్యులు జంగయ్య, లాలయ్య, కిషన్, కృష్ణారెడ్డి,భిక్షపతి ,నాయకులు వడ్డేపల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని ర్యాలీ
నవతెలంగాణ-రాజపేట

బీసీ, ఎస్సీ, ఎస్టీ పేద విద్యార్థులకు రావాల్సిన పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో శుక్రవారం రాజపేట గాంధీ చౌరస్తా నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.తహసీల్దార్‌కు వినతిపత్ర అందజేశారు.ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పంగ రవి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల నుండి పట్టణ కేంద్రాలకు విద్యాసంస్థల సమయానికి అనుగుణంగా బస్సులు నడపాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర నాయకులు బూడిద శ్రవణ్‌కుమార్,జిల్లా నాయకులు తుంగ శ్రవణ్‌కుమార్,గుండె రమేష్,మండల నాయకులు చింతల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రూ.30 వేల ఆర్థికసాయం అందజేత
నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి మండలంలోని ఎర్రంబెల్లి గ్రామానికి చెందిన మహిళా రైతు నోముల గౌరమ్మ (65) అనారోగ్యంతో మృతి చెందింది.దీంతో ఆమె కుటుంబానికి పీఏసీఎస్ చందుపట్ల బ్యాంక్ తరఫున బ్యాంకు చైర్మెన్ మందడి లక్ష్మీనరసింహారెడ్డి రూ.30వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో సంఘం డైరెక్టర్లు పెద్దింటి మల్లారెడ్డి, సంఘం సిబ్బంది సీఈఓ దంతూరి నర్సింహ, మొలుగు నర్సింహ పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం సభ
నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

భువనగిరి మండలంలోని తాజ్‌పూర్ గ్రామంలో జిల్లా మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో భువనగిరి ప్రాజెక్ట్ బొల్లేపల్లి సెక్టార్ తాజ్‌పూర్ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ లక్ష్మి మాట్లాడుతూ పౌష్టికాహారం తీసుకోవాలన్నారు.రక్తహీనత, నార్మల్ డెలివరీ అయ్యేలా చూడాలన్నారు. జిల్లా మహిళా సాధికారత కేంద్రం మిషన్ కోఆర్డినేటర్ హర్ష మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పథకాలను వినియోగించుకోవాలన్నారు.లింగ వివక్ష లేకుండా ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలన్నారు.ఉమెన్ హెల్ప్‌లైన్ నెంబర్లు, చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్లు 181, 1098 ఆపదసమయంలో ఈ నెంబర్లను సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం జిల్లా మిషన్ కోఆర్డినేటర్ కుమారి హర్ష, భార్గవి, నిఖిత, మనీషా, సూపర్‌వైజర్ లక్ష్మీ, అంగన్‌వాడీ టీచర్ పాల్గొన్నారు.

శ్రీనివాస్‌ను అభినందించిన సీపీ
నవతెలంగాణ-బొమ్మలరామారం

రూ.1.26కోట్ల చేసే బంగారం నగలను దోపిడీ చేస్తున్న అంతరాష్ట్ర దొంగల ముఠాను ఛేదించి పట్టుకున్నందుకు చురుకుగా విధులు నిర్వహించిన పోలీసులకు సీపీ సుధీర్‌బాబు శుక్రవారం రివార్డులు అందజేశారు. అనంతరం బొమ్మల రామారం మండల పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న జి .శ్రీనివాస్ చురుకుగా పాల్గొన్నందుకు ప్రత్యక్షంగా అభినందించారు.



ఘనంగా నాగుల పంచమి
నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండల కేంద్రంలో శుక్రవారం శ్రీ కనకదుర్గ దేవాలయంలో నాగుల పంచమి సందర్భం పుస్కరించుకొని తెలంగాణ మహిళా సంక్షేమ సమితి రాష్ట్ర చైర్మెన్ బండ్రు శోభారాణి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. గోత్ర నామాలతో అర్చన నిర్వహించారు. ఉదయం తెల్లవారు జాము నుండి శ్రీ కనకదుర్గ ఆలయం, సంతోషిమాతఆలయం, శ్రీ రంగనాయక ఆలయం, శివాలయం, చాముండేశ్వరాలయం మహిళలు ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ కొలుపుల హరినాథ్, కమిటీ సభ్యులు బేతిరాములు, మొరిగాడి వెంకటేష్, దశరథ,రాములు పాల్గొన్నారు.



ఆదివాసీ హక్కుల రక్షణ కోసం పోరాడుదాం
నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆదివాసీ హక్కులకు రక్షణ కోసం ,ప్రజలు మేధావులు సంఘటితంగా పోరాడుదామని, అడవులను లూటీ చేస్తున్న కార్పొరేట్ సామ్రాజ్యవాద సంస్థలకు వ్యతిరేకంగా పోరాడుదామని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ భువనగిరి డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్ పిలుపునిచ్చారు. ఆలేరు మండల కేంద్రంలో శుక్రవారం న్యూడెమోక్రసీ కార్యాలయంలో గడ్డం నాగరాజు అధ్యక్షతన ప్రపంచ ఆదివాసీ దినోత్సవం పురస్కరించుకొని సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవులకు ఆదివాసీలు అందమని,వారే లేకపోతే మూలవాశీలమైన మానవమనుగడ కష్టమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి కళ్లెపు అడవియ్య, నేరేడుస్వామి, పంచాలమురళి,ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు గడ్డం నాగరాజు, ప్రధానకార్యదర్శి దార భాస్కర్, ఎలగందులసిద్దులు, ఎలగందుల సిద్దులు, ఇక్కిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఆవాజ్ రాష్ట్ర సెమినార్‌ను జయప్రదం చేయండి
నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

ఆవాజ్ ఆధ్వర్యంలో 'రాజ్యాంగహక్కులు -లౌకికవాదం ఎదురవుతున్న సవాళ్లు' అనే అంశంపై జరిగే రాష్ట్ర సెమినార్‌ను జయప్రదం చేయాలని ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎంఏ ఇక్బాల్ ఒక ప్రకటనలో కోరారు.ఆగస్టు 10 న 11 గంటలకు భువనగిరి పట్టణ కేంద్రంలోని శ్రీ శ్రీనివాస(దివ్య) ఫంక్షన్‌హాల్‌లో జరిగే సదస్సుకు డాక్టర్ మాడభూషి శ్రీధర్ ఆర్‌టీఐ ఐ మాజీ జాతీయ కమిషనర్, ప్రొఫెసర్ రియాజ్ గ్రంథాలయ రాష్ట్ర చైర్మెన్ ప్రొఫెసర్ అన్సారి హాజరవుతున్నారని తెలిపారు.

నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
శనివారం | ఆగస్టు 10, 2024 | www.navatelangana.com

బహదూర్‌పేటలో అరుదైన కొండచిలువ ప్రత్యక్షం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మున్సిపాలిటీ బహదూర్‌పేటలో శుక్రవారం రైతు వసపరి స్వామి వ్యవసాయ క్షేత్రం వద్ద పాములలో అరుదైన జాతి , విషపూరితమైన కొండచిలువ ప్రత్యక్ష మైంది. కొండచిలువ దాదాపు 8 అడుగుల పొడవు ఉంటుంది. దీంతో అక్కడ రైతులు భయభ్రాంతులకు గురయ్యారు. అడవులన్ని నరికివేయడంతో విషపూరిత మైన సర్పాలు మండలంలోని పలు గ్రామాలలో కనబడుతు న్నాయని, ఆయా గ్రామాల రైతులు పలుమార్లు పేర్కొన్నారు.ఆలేరు పరిధిలో సంచరిస్తున్న విశ్వసర్పాలను అటవీశాఖ అధికారులు గుర్తించి పట్టుకోవాలని రైతు వస్పరిస్వామి కోరుతున్నారు. ఇటీవల గొలనుకొండ గ్రామంలో పాముకాటుకు యువరైతు మృతి చెందాడు. కాటుకు పలువురు రైతులు గురై చికిత్స పొంది ప్రాణాలతో బయటపడ్డ సంఘటనలు అనేకం వెలుగు చూశాయి. రైతులు అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ శాఖ చే ప్రతి రైతు సేఫ్టీ కొరకు పొడవాటి షూలు, బ్లౌజులు ఇప్పించి రైతులకు భరోసాగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

వయనాడు వరద బాధితులను ఆదుకోండి

- డివైఎఫ్ఐ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రవినాయక్

నవతెలంగాణ-మిర్యాలగూడ

కేరళ వాయినాడ్ వరద బాధితులను ఆదుకోవాలని, తమ వంతు సహకారాన్ని అందించి మళ్లీ తిరిగి వాళ్ల కోలుకునేలా చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్ అన్నారు. డివైఎఫ్ఐ కమిటీ ఆధ్వర్యంలో కేరళ వాయునాడు వరద బాధితులకు విరాళాలు సేకరించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు ఆ బాధితులను ప్రజలందరూ కలిసి సహకరించాలని పిలుపునిచ్చారు. మనం చేసే సహాయం కొంతైనా, అందరం కలిస్తే అది కొండంత అవుతుందని అన్నారు. అందుకే చిన్న చిన్న సహాయాలు చేసి మానవత్వం చాటుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు వదుద్, నాగేశ్వరావు, ఆశీర్వాదం, రామారావు, శ్రీను, అనిల్, శేఖర్, వినోద్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

చదువే ముఖ్యం ..సాధనే మార్గం..

- కలెక్టర్ హనుమంతు కే.జెండగే

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



చదువే ముఖ్యమని, సాధనే మార్గమని కలెక్టర్ హనుమంత్ కే.జెండగే విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు.శుక్రవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఎందుకు జరుపుకుంటు న్నామో గ్రహించాలని, ఆదివాసీ మహనీయులదారిలో వెళితే ఫలితాలు బాగుంటాయన్నారు.కొమురం భీమ్ పోరాటం, సంత్‌సేవాలాల్ సందేశం అర్థం చేసుకోవాలన్నారు.సమాజంలో మంచిగా వుండాలని, అడవిని కాపాడుకోవాలని, ప్రకృతిలో మమేకం కావాలనే వారు సందేశం ఇచ్చారన్నారు.13 ఏండ్ల పిన్నవయస్సులో మౌంట్ ఎవరెస్ట్ అధిరోహించిన మలావత్‌పూర్ణ ఈ జిల్లాలో చదువుకోవడం గర్వకారణమని తెలిపారు.బంజారాభాషలో భగవద్గీతను అనువదించి కేంద్ర ప్రభుత్వం ద్వారా పద్మశ్రీ పురస్కారం పొందిన కేతావత్ సోమ్లానాయక్ సాంస్కృతిక సంప్రదాయ విజ్ఞానం వచ్చే తరాలకు అందించడం వారి సేవకు నిదర్శనమన్నారు.మీరంతా వారి కఠోర పరిశ్రమను స్మరించుకోవాలని, విద్యార్థిదశలో వున్న మీరంతా వారి బాటలో నడవాలన్నారు.జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె గంగాధర్ మాట్లాడుతూ ఆదివాసీ జీవన విధానం భిన్నంగా ఉంటుందన్నారు.విద్యతోనే అన్నింటిని జయించాలని, మీరందరూ గొప్పగా చదువుకొని భవిష్యత్ మార్గానికి అడుగులు వేయాలని కోరారు. అనంతరం వివిధ గిరిజన సంఘాల ప్రతినిధులు సంతోష్ నాయక్, చంద్రభానునాయక్, రాంజీనాయక్, రాజేంద్రనాయక్, రమేష్‌నాయక్ 'ఆదివాసీలహక్కులు, జీవన విధానం'పై మాట్లాడారు.ఆదివాసీ జీవన విధానంపై నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వపోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మెమొంటోలు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఆర్డీఈఓ సురేష్, సంక్షేమ పాఠశాలల ఉపాధ్యాయులు, గిరిజన సంక్షేమ శాఖ సిబ్బంది, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహనుండాలి

- ఆరోగ్య విస్తరణ అధికారి రవి కుమార్

నవతెలంగాణ-తుంగతుర్తి



వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఆరోగ్య విస్తరణ అధికారి రవి కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. నీరు నిల్వ ఉండడం వలన దోమల వ్యాప్తించి అనేక వ్యాధులు ప్రభలుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత రాణి,హెల్త్ అసిస్టెంట్స్ గాజుల సోమన్న, ఏఎన్ఎంలు రజిత, నాగమణి ఉపాధ్యాయులు, స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా అన్నారం గ్రామ సెక్రటరీ దుండి రమేష్ ఆశ కార్యకర్తలు రమ, లీలమ్మ, మేరమ్మ, బుర్ర పద్మ పాల్గొన్నారు.

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందాం

- పాలడుగు ప్రభావతి

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్



ఆగస్టు 9 నాడు దేశ స్వాతంత్రం కోసం ఇచ్చిన పిలుపు క్విట్ ఇండియా స్ఫూర్తితో సేవ్ ఇండియా అంటూ దేశాన్ని కాపాడుకుందామని ఐద్వాజిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభావతి పిలుపునిచ్చారు. శుక్రవారం ఐద్వా ఆధ్వర్యంలో పట్టణంలో క్లాక్ టవర్ సెంటర్లో నిరసన వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం బరితెగించి మహిళల హక్కులను కాలరాస్తోందన్నారు. మహిళలపై దాడులు ,దౌర్జన్యాలు జరుగుతున్నాయన్నారు. ప్రజా రైతు వ్యతిరేక పాలన కొనసాగిస్తుందని ఆరోపించారు. దేశ సార్వభౌమత్వాన్ని తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. డిజిల్, పెట్రోల్, గ్యాస్, నిత్యవసర వస్తువుల ధరలు పెంచి పేదల నడ్డి విరిచిందన్నారు. బిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారతదేశాన్ని మత ఉన్మాదాన్ని రెచ్చగొడుతూ ప్రజల మధ్య చీలికలు తెచ్చిందని ఆరోపించారు. ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచి పట్టణ ప్రాంతాలకు విస్తరింప చేయాలని, మహిళలకు పారిశ్రామిక కేంద్రాలను ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ, సహాయ కార్యదర్శి భూతం అరుణకుమారి, శివమ్మ, ప్రసన్న, లక్ష్మి, రాములమ్మ, వెంకటమ్మ సులోచన తదితరులు పాల్గొన్నారు.

అమెరికాలో ముఖ్యమంత్రికి వినతి

- రావి నారాయణరెడ్డి విగ్రహం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



అమెరికా పర్యటనలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని రావి నారాయణ రెడ్డి సేవా సంస్థ, అమెరికా విభాగం సభ్యులు రావి అనిల్‌రెడ్డి, కాగిదాపురం ప్రదీప్‌రెడ్డి, బందారం అనిల్ న్యూజెర్సీలో కలిసి రావి నారాయణరెడ్డి విగ్రహాలను ఏర్పాటు చేయాలని ఎన్నారై అమెరికా విభాగం తరఫున వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ 1952 సం.లో జరిగిన భారత దేశ మొట్టమొదటి లోక్‌సభ ఎన్నికల్లో దేశం మొత్తం మీద, జవహర్‌లాల్ నెహ్రూ కంటే కూడా అత్యధిక మెజారిటీ సాధించి ప్రథమ పార్లమెంట్‌ను ఆరంభించారన్నారు. ప్రారంభించిన బొల్లేపల్లి గ్రామం, యాదాద్రి భువనగిరి జిల్లా వాసి కీ.శే. రావి నారాయణరెడ్డి గురించి ప్రస్తావించినట్టు తెలిపారు. రానారె సంస్థ, యస్ఆర్ఐ విభాగం తరపున ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇచ్చారు. హైదరాబాదులో, భువనగిరిలో రానారె నిలువెత్తు కాంస్య విగ్రహాలు ఏర్పాటు చేయాలని, ప్రాంతాలకు, నిర్మాణాలకు వారి నామకరణం చేయాలని, పరిశోధనా రంగంలో అవార్డు ఏర్పాటుకై, రాయగిరిలో తలపెట్టిన స్టేడియంకు రానారె నామకరణం చేయాలని కోరారు. అందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు.

ప్రభుత్వాలు మారినా.. గీత కార్మికుల రాత మారలే

- కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏలుగూరి గోవిందు, మడ్డి అంజిబాబు

నవతెలంగాణ-సూర్యాపేట



రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినా కల్లు గీత కార్మికుల రాతలు మాత్రం మారడం లేదని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏలుగూరి గోవిందు, మడ్డి అంజిబాబులు అన్నారు. శుక్రవారం స్థానిక యంవిఎన్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. గీత కార్మికుల వృత్తిలో ప్రమాదాలు జరుగుతాయని తెలిసి కూడా బతుకుదెరువు కోసం ప్రాణాలు అరిచేతిలో పెట్టుకుని తాళ్లు ఎక్కుతున్నారని పేర్కొన్నారు. ఇటీవల కోదాడ మండలం ముకుందాపురం గ్రామంలో ఓ గీత కార్మికుడు ఆర్థిక ఇబ్బందులతో తాడిచెట్టుపైనే ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. ఆయనను కిందికి దింపే క్రమంలో మరో గీత కార్మికునిపై మృతదేహం పడి తీవ్రగాయాల య్యాయని, ఇంత జరిగినా వారిని పరామర్శించే ందుకు సంబంధిత ఎక్సైజ్ మినిస్టర్ జూపల్లి కృష్ణారావుకు తీరికలేదా అని ప్రశ్నించారు. వారికి ఎక్స్‌గ్రేషియా నెలరోజుల లోపు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిందని పేర్కొన్నారు. కాగా ఈ 10 నెలల కాలంలో 45 మంది ప్రమాదానికి గురయ్యారని ఇంకా 10 మంది చనిపోయారని కానీ ఇంతవరకు ఎవ్వరిని పరామర్శించక పోవడంతో పాటు ఒక్కరికి కూడా ఎక్స్‌గ్రేషియా ఇవ్వలేదని పేర్కొన్నారు. పెండింగ్ లో ఉన్న ఎక్స్‌గ్రేషియాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.

వైజ్ఞానిక దృక్పథానికి ఆద్యులు ఆదివాసులు

- డా. ఆప్కా నాగేశ్వరరావు

నవ తెలంగాణ- నార్కట్ పల్లి



వైజ్ఞానిక దృక్పథానికి ఆద్యులు ఆదివాసులు అని ఉస్మానియా విశ్వవిద్యాలయ జువాలజీ అధ్యాపకులు డా.ఆప్కా నాగేశ్వరరావు పేర్కొన్నారు. .మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఎస్సీ, ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమానికి ఓఎస్డి ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, ఉస్మానియా విశ్వవిద్యాలయ జువాలజీ అధ్యాపకులు డా ఆప్కా నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. డా మద్దిలేటి అధ్యక్షతన సైన్స్ కళాశాల వేదికగా జరిగిన కార్యక్రమంలో ముందుగా ఆదివాసుల చైతన్యానికి ప్రతీకైనా పతాక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆప్కా నాగేశ్వరరావు మాట్లాడుతూ తొలి శాస్త్రవేత్తలు ఆదివాసులని, పర్యావరణహిత జీవనానికి, నాగరికతకు నడకలు నేర్పిన దార్శనికులని కొనియాడారు. ఆదివాసి సమాజానికి జరుగుతున్న అన్యాయాలపై గొంతెత్తి హక్కుల పరిరక్షణకు పాటుపడాలని సూచించారు. అనంతరం ఆచార్య కొప్పుల అంజిరెడ్డి మాట్లాడుతూ విద్యాధికులు చైతన్యవంతమైన సమాజానికి హక్కుల పరిరక్షణకు స్ఫూర్తిదాయక చొరవను, పాత్ర పోషించాలన్నారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేసిన సాంప్రదాయక నృత్యాలు ప్రదర్శనలు సభికులను అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా తిరుమల, డా కే మాధురి తదితర అధ్యాపకులు, పీహెచ్డీ స్కాలర్ నవీన్, కొమరం రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

నాణ్యమైన బియ్యం అందించాలి

నవతెలంగాణ -హాలియా



విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనంకు నాణ్యమైన బియ్యం అందించాలి అని ఎస్ఎఫ్ఐ నాగార్జునసాగర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు నల్లబెల్లి జగదీష్ కోరే రమేష్ అన్నారు. ఎస్ఎఫ్ఐ హాలియా మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పలు విద్యాసంస్థలో ఎస్ఎఫ్ఐ సభ్యత్వం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనంకు నాణ్యమైన బియ్యం రాక ఏజెన్సీలో వండుతున్న అన్నం ఇబ్బందులుగా మారుతున్నాయన్నారు. విద్యార్థులు తినకుండా ఉపవాసం ఉండి విద్యను అభ్యసించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు.హాస్టళ్లలో నేటి వరకు నోట్ పుస్తకాలు బట్టలు,దుప్పట్లు ఇవ్వలేదన్నారు. హాస్టల్ విద్యార్థులకు మంచి బియ్యం,నోటు పుస్తకాలు, బట్టలు, దుప్పట్లు పంపిణీ చేసే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అనుముల మండల కమిటీ సభ్యులు వర్షిత్,జానీ, అంజలి అఖిల్ మహేష్,అరవింద్, ఆంజనేయులు, మహేందర్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

మాయమాటలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది

- మాజీమంత్రి జగదీష్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలు చెప్పి ప్రజలను తప్పుదోవపట్టించి అధికారంలోకి వచ్చిందని మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో జరిగిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గత బీఆర్‌యస్ ప్రభుత్వంలో మంజూరు అయిన కల్యాణలక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. రాష్టంలో కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ మాట ఏటుపోయిందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో చివ్వెంల మండల అధ్యక్షులు జీవన్ రెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ మరినేని సుదీర్రావు, మాజీ జెడ్పీటీసీ రౌతు నరసింహారావు, హనుమంతరావు, చందుపట్ల గ్రామ శాఖ అధ్యక్షులు శిగ వీరాస్వామి, నాయకులు గుద్దేటి చిన్న వెంకన్న, యువజన సంఘంమండల అధ్యక్షులు చెరుకు నగేష్, శిగ ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజాసమస్యలను పరిష్కరించాలి

- సీపీఐ నల్గొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం



నవతెలంగాణ - చండూరు

ఎన్నికల సమయంలో ప్రజలకుఇచ్చిన హామీలను చేయాలని, మునుగోడు నియోజకవర్గంలో చిన్న నీటి వనరులైన వెల్మకన్య ఫీడర్ ఛానల్, శేసిలేటి వాగు ఫీడర్ ఛానల్ నిర్మాణం పనులను పూర్తి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడుస్తున్నా కనీసం నిరుపేదలకు రేషన్ కార్డులు, ఆసరా పెన్షన్స్ ఇవ్వలేకపోయారన్నారు. ఆ పార్టీ మఖండల కార్యవర్గ సభ్యుడు తిప్పర్తి రాములు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు నలపరాజు రామలింగయ్య, మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్, మండల పార్టీ సహాయ కార్యదర్శిలు పల్లె యాదయ్య బొడ్డు వెంకటేశ్వర్లు, ఏఐఎస్ఎఫ్ రాష్ట ఉపాధ్యక్షులు బరిగెల వెంకటేష్, దోటి వెంకన్నపాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్



పర్యావరణం సమతుల్యం చేయడంలో మొక్కలు, వృక్షాలు కీలకం అని, మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు.శుక్రవారం, యాదగిరిగుట్ట మండలం సైదాపూర్‌లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ఆయన పాల్గొని వీరభద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు.ముందుగా వీరభద్రస్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీర్ల ఐలయ్య మాట్లాడుతూ నేటి మొక్కల రేపటి వృక్షాలని, మొక్కలు నాడడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.భవిష్యత్‌లో క్రీడాకారులకు, వాకర్స్‌కు, క్రీడలను వీక్షించే అభిమానులకు, ప్రజల ఆరోగ్యానికి ఎంతగానో ఉపకరిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బీర్ల శంకర్, మాజీఎంపీపీ చీర శ్రీశైలం, దుంబాల వెంకటరెడ్డి, కౌన్సిలర్ ముక్కర్ల మల్లేష్‌యాదవ్, భరత్‌గౌడ్, పంచాయతీ సెక్రెటరీ రోజా పాల్గొన్నారు.

రేపే బోనాల పండుగ



- ముమ్మరంగా పండుగ ఏర్పాట్లు.. ముస్తాబయిన దేవాలయం

నవతెలంగాణ- సూర్యాపేట

జిల్లా కేంద్రంలో ఈ నెల 11న (ఆదివారం) జరిగే బోనాల పండుగ సందర్భంగా ముత్యాలమ్మ దేవాలయం ముస్తాబౌతోంది. పట్టణంలోని కృష్ణా టాకీస్ వద్దగల శ్రీ ఊర ముత్యాలమ్మ దేవాలయంలో కమిటీ వారు ఏర్పాట్లు చేస్తున్నారు. మునుపెన్నడూ లేని విధంగా ఈసారి దేవాలయ కమిటీ వారు ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు చేపట్టారు. కాగా దేవాలయం ముస్తాబు దాదాపుగా పూర్తి కావచ్చింది. దేవాలయంలోపల మూడు కులాలకు చెందిన దేవతా విగ్రహాలు ఉన్నాయి. ప్రధానంగా ముగ్గురు అమ్మవార్ల ప్రతిమల అలంకరణలతో పాటు దేవాలయాలకు రంగులు అద్దారు. ప్రధాన గుడి కి వెనుక భాగంలో అమ్మ వారి అద్భుతమైన చిత్రం ఆకర్షణగా నిలిచింది. అదేవిధంగా పండుగ విశిష్టతను తెలియజేసే విధంగా దేవాలయం చుట్టు పక్కల చిత్రాలను అందంగా తీర్చి దిద్దుతున్నారు. మున్సిపల్ చైర్మెన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, కమిషనర్ శ్రీనివాస్‌ల ఆదేశాల మేరకు శానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది దేవాలయంలో క్లీన్ అండ్ గ్రీన్ నిర్వహిస్తున్నారు. అదేవిధంగా కౌన్సిలర్ ఆకుల కవిత లవకుశ పనులను దగ్గర ఉండి పర్యవేక్షిస్తున్నారు. డీఎస్పీ రవి దేవాలయాన్ని సందర్శించి బందోబస్తు ఏర్పాట్లపై పరిశీలించారు. యస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు దేవాలయం వద్ద ఎలాంటి సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని డీఎస్పీ రవి పేర్కొన్నారు. బోనాల పండుగలో ప్రజలు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాల్సిందిగా కమిటీ వారు విజ్ఞప్తి చేశారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

- మున్సిపల్ కమిషనర్ భాస్కర్ రెడ్డి

నవతెలంగాణ - చండూరు



మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో స్వచ్ఛదనం ,పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతో పాటు వర్షపు నీరు నిల్వ ఉన్న చోట మట్టితో నింపే కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. వార్డులలో పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అరుణ కుమారి, డాక్టర్ బ్లెస్సి , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ అరవింద్ రెడ్డి, ఎస్ ఎస్ జి, ఆర్ పి, అంగన్వాడి నిర్వాహకులు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం-పచ్చదనం విద్యార్థులకు అవగాహన


పట్టణకేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో శుక్రవారం స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు మున్సిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి సీజనల్ వ్యాధులు, ప్లాస్టిక్ వేరనెస్, తడి, పొడి చెత్తపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో జడ్పీహెచ్ఎస్ హెడ్ మాస్టర్ బిక్షం, డాక్టర్ బ్లెస్సీ, మున్సిపల్ మేనేజర్ ఆర్. అరుణ కుమారి, మెప్మా సిబ్బంది, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ ఎం. అరవింద్ రెడ్డి పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యలపై యూటీఎఫ్ నిరంతరం పోరాటం

- సంఘం జిల్లా అధ్యక్షులు సోమయ్య

నవతెలంగాణ-తుంగతుర్తి

తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాడేది టీఎస్‌యూటీఎఫ్ మాత్రమేనని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు నన్నేబోయిన సోమయ్య అన్నారు. శుక్రవారం తుంగతుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని మండలంలోని వివిధ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో,ప్రాథమిక పాఠశాలలు,గురుకులాలలో సభ్యత్వ నమోదు నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెలుగు రమేష్ తుంగతుర్తి మండల అధ్యక్షులు మల్లెపాక రవీందర్ ప్రధాన కార్యదర్శి వేము రవీందర్ రెడ్డి మండల ఉపాధ్యక్షుడు గోపయ్య, పాలకుర్తి ఎల్లయ్య, విజయ్ కుమార్ పాల్గొన్నారు.



గిరిజన హక్కులను కాపాడటంలో కేంద్ర ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ -హాలియా

గిరిజన హక్కులను కాపాడడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు కోర్ర శంకర్ నాయక్ అన్నారు.శుక్రవారం హాలియా పట్టణంలో త్రివేణి ఒకేషనల్ కాలేజీలో ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవ సభను నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు 9 న జరుగుతున్న ప్రపంచ గిరిజన హక్కుల దినోత్సవాలలో రాజకీయాలకు అతీతంగా గిరిజనులు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.కేంద్ర, ప్రభుత్వ గిరిజన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించకుండా వివక్ష చూపుతున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర నాయకులు మేరావత్ ముని నాయక్ డేపావత్ శివాజీ నాయక్ జిల్లా ఉపాధ్యక్షులు రమావత్ నరేష్ నాయక్ ఎల్ ఎస్ పి ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ధరావత్ హరి నాయక్ హాలియా పట్టణ అధ్యక్షులు నేనావత్ అశోక్ నాయక్ తిరుమలగిరి మండల అధ్యక్షులు కోర్ర రాజు నాయక్ లాలూ సుందర్ , తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ డిగ్రీ,జూనియర్,ఐటీఐ కళాశాలలు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-మర్రిగూడ

మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ,జూనియర్,ఐటిఐ కళాశాలలు ఏర్పాటు చేయాలని సీపీఐ మండల సహాయ కార్యదర్శి బూడిద సురేష్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ప్రభుత్వాలు ఎన్ని మారినా మండల పరిసర ప్రాంతాల విద్యార్థుల జీవితాల్లో మార్పులు జరగడం లేదన్నారు.ఎమ్మెల్యే తక్షణమే స్పందించి మండలకేంద్రంలో జూనియర్,డిగ్రీ,ఐటిఐ,కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు.ఈ సమావేశంలో ఆ పార్టీ మండల కార్యవర్గ సభ్యులు కొనిరెడ్డి గిరి, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి ఇస్కిళ్ల మహేందర్, ఏఐవైఎఫ్ మండల సహాయ కార్యదర్శి సిరిపంగి శ్రీనివాస్, మండల నాయకులు పున్నం సుభాష్ పాల్గొన్నారు.

విధులను బహిష్కరించిన న్యాయవాదులు

నవతెలంగాణ- దేవరకొండ

జనగాం జిల్లా కేంద్రం లో న్యాయవాదులు అమృత రావు మరియు వారి సతీమణి కవిత గార్లపై పోలీసువారు చేసిన దాడికి నిరసనగా దేవరకొండ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2 వ రోజు శుక్రవారం నిరసన తెలిపి ధర్నా నిర్వహించారు. అనంతరం కోర్టు విధులను బహిష్కరించారు.

రైల్వే యూటీఎస్ యాప్‌ను సద్వినియోగం చేసుకోండి

- డీసీఎం కమలాకర్ బాబు

నవతెలంగాణ- మిర్యాలగూడ రూరల్

రైల్వే శాఖ సాధారణ టిక్కెట్ల కోసం రూపొందించిన యూటీఎస్ యాప్ ను ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని దక్షిణ మధ్య రైల్వే డివిజనల్ కమర్షియల్ మేనేజర్ కే. కమలాకర్ బాబు కోరారు. మిర్యాలగూడ రైల్వే స్టేషన్ లో శుక్రవారం ఆయన యూటీఎస్ యాప్ వినియోగం గురించి ప్రయాణికులకు అవగాహన కల్పించి మాట్లాడారు. గంటల తరబడి క్యూ లైన్ లో నిలబడకుండా సాధారణ రైల్వే టికెట్లను ప్రయాణికులు యాప్ ద్వారా చేసుకోవచ్చని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అంత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సిఐ ఎస్.రాజు, ఎస్.సతీష్, టిటిఐలు దాశరథి, టివి.రావు, హేమకుమార్, సీసీటీసీ జవహర్లాల్ తదితరులు పాల్గొన్నారు.

బుద్ధదేవ్ భట్టాచార్య ఆశయ సాధనకు కృషి చేయాలి

నవతెలంగాణ- నార్కట్‌పల్లి



మాజీ సీఎం బుద్ధదేవ్ భట్టాచార్య ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి చెరుకు పెద్దులు పేర్కొన్నారు . మాజీ సీఎం బుద్ధదేవ్ భట్టాచార్య మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ శుక్ర వారం నార్కట్ పల్లి బస్టాండ్ ఆవరణలో సిపిఐ(ఎం) పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుద్దా దేవ్ భట్టాచార్య పశ్చిమ బెంగాల్ రెండు పర్యాయాలు పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులుగా ప్రజలకు ఎంతో సేవ చేశారని అన్నారు ప్రజా సమస్యల పైన ప్రజలపైన మమేకమైన ప్రేమ తో సమాధానం చెప్పేవారు తాను సీఎంగా ఉండి కూడా చిన్న అపార్ట్మెంట్లో రెండు గదులలోనే ఉండేవారు ఆయన చాలా నిరాడంబరమైన జీవితం గడపారన్నారు..మండల కమిటీ సభ్యులు కొప్పు శ్రవణ్, దండు రవి, ఆమనగంటి ఐలయ్య, మల్లం మహేష్, ఆకారపు నరేష్ ఆమనగంటి వేణు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో భూసారం వృద్ధి

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

ప్రకృతి వ్యవసాయం ద్వారా భూసారం పెరుగుతుందని కే.వికే-గడ్డిపల్లి శాస్త్రవేత్త ఎ.కిరణ్ అన్నారు. శుక్రవారం సూర్యాపేట మండల పరిధిలోని ఇమాంపేట గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డి.నరేష్, సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ ఇంఛార్జి మాట్లాడారు. భారత ప్రభుత్వ వ్యవసాయ మంత్రిత్వ శాఖ అటారి హైదరాబాద్ వారి సహకారంతో ప్రకృతి వ్యవసాయంపై రైతు శిక్షణ, అవగాహన కార్యమాలు నిర్వహిస్తూ రైతులను ప్రోత్సహిస్తున్నామన్నారు. శాస్త్రవేత్త డి.ఆదర్శ్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో తయారుచేసే ద్రావణాల కషాయాల తయారీ మరియు వాడే విధానం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ పాముల ఉపేందర్, గ్రామ కార్యదర్శి కల్యాారు జోష్ణ రైతులు నాగిరెడ్డి చాకిరెడ్డి, గోపాల్ రెడ్డి, కొండయ్య, రాములు ,ఆంధ్ర లోయోల అకాడమీ కాలేజీ ఫైనల్ ఇయర్ చదువుతున్న వ్యవసాయ విద్యార్థులుకె.విక్రమ్,ఎం. హేమంత్, టి.భార్గవ్ పాల్గొన్నారు.

కనకదుర్గాదేవి ప్రత్యేక పూజలో వేముల వీరేశం

నవతెలంగాణ-చిట్యాల



పట్టణకేంద్రంలోని కనకదుర్గ అమ్మవారి ఆలయంలో శ్రావణమాసం తొలి శుక్రవారం రోజున ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే వేముల వీరేశం, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి పాల్గొన్నారు. అనంతరం గోపూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కనకదుర్గాదేవి ఆలయ కమిటీ చైర్మన్ మారగోని ఆంజనేయులు, డైరెక్టర్లు బుద్ధ విమల కృష్ణమూర్తి, గంజి వెంకటేశం, వరకాంతం నర్సిరెడ్డి, రుద్రారపు లింగయ్య, జిట్ట సాయిలు, వనమా నిఖల్ కుమార్, ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, రెముడాల లింగస్వామి, పాటి మాధవరెడ్డి, మాజీ పీఏసీఎస్ఎస్ చైర్మన్ నర్రా మోహన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఎద్దులపురి కృష్ణ, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బోడ స్వామి, నాయకులు దుబ్బాక అమరేందర్ రెడ్డి, పందిరి రమేష్, ఏనుగు అంజిరెడ్డి, మేడిశెట్టి ఉమాశంకర్, జమాండ్ల శ్రీనివాస్ రెడ్డి, ఏర్పుల పరమేష్, సైదులు, బూరుగు దశరథ, భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పిట్టల శ్రీనివాస్ కుటుంబానికి టైలర్ల ఆర్థికసాయం

నవతెలంగాణ-రామన్నపేట

సీపీఐ(ఎం) మండల నాయకులు పిట్టల శ్రీనివాస్ ఇటీవల అకాల మృతిచెందడంతో ఆయన కుటుంబానికి టైలర్స్ అసోసియేషన్ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రూ.41,600 ఆర్థికసాయం అందజేశారు.శ్రీనివాస్ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని టైలర్ల అసోసియేషన్ నాయకులు సభ్యులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ మండల అధ్యక్షులు సంగిశెట్టి వేణుగోపాల్, మాదాసు నరసింహ, మహమ్మద్ నజీర్, ఎండి అతిక్ బాబా, వర్కాల మల్లేశం, ఏలూరి రవి, చెరుకు సాయికుమార్, సత్యనారాయణ, బిట్ల రమేష్, లవణం ఉపేందర్, నౌషిక్ తదితరులు పాల్గొన్నారు.



తల్లి, పిల్లల ఆరోగ్యం ముఖ్యం

- కలెక్టర్ హనుమంతు కె.జెండగే

నవతెలంగాణ-నల్లగొండడెస్క్

పిల్లల ఆరోగ్యంతో పాటు తల్లుల ఆరోగ్యం కూడా ముఖ్యమని కలెక్టర్ హనుమంత్ కె.జండగే అన్నారు.శుక్రవారం బీబీనగర్ మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రాన్ని ఆయన సందర్శించినారు.ఈ సందర్భంగా కలెక్టర్ చిన్నారులకు అన్న ప్రసన్న చేయించారు, అలాగే అంగన్వాడి కేంద్రానికి హాజరైన బాలింతల తో ఆయన మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు పోషకాహారలోప నివారణ, రక్తహీనత నివారణ, సాధారణ ప్రసవాల పెంపుదల లక్ష్యంతో శుక్రవారం సభ నిర్వహించడం జరుగుతుందన్నారు.గర్భిణులు, బాలింతలు అంగన్వాడీ కేంద్రాలకు వచ్చి ఒకపూట సంపూర్ణ భోజనం తినాలని కోరారు. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లల బరువు ఎత్తు చూపిస్తూ పిల్లలు ఎదుగుదలను గమనిస్తూ అంగన్వాడి టీచర్లు సలహాలు పాటించాలనానరు. అనంతరం ఆయన సీడీపీఓలకు, సూపర్‌వైజర్లకు పలు సూచనలు చేశారు. అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం సభ తప్పనిసరిగా నిర్వహించాలని గర్భిణులకు, బాలింతులకు అవగాహనా కార్యక్రమం చేపట్టి సంక్షేమ కార్యక్రమాలకు తోడ్పడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి, ఎంపీడీఓ శ్రీనివాస్, సీడీపీఓ శైలజ, సూపర్వైజర్ కరుణ, గ్రామపంచాయతీ కార్యదర్శి, అంగన్వాడీ టీచర్లు, ఆశాలు,ఏఎన్ఎంలు పాల్గొన్నారు.





పర్యావరణ పరిరక్షణ అందరి భాధ్యత

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మిర్యాలగూడ ఆధ్వర్యంలో 25వేల మొక్కల పెంపకం కార్యక్రమంలో భాగంగా వెంకటరమణ రైస్‌మిల్ ఆధ్వర్యంలో 250 మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించి మాట్లాడారు. ప్రతి రైస్ మిల్ 250 మొక్కలను నాటుతామని ఇచ్చిన మాట ప్రకారం శుక్రవారం మొక్కలను నాటడం జరిగిందన్నారు. పర్యావరణ పరిరక్షణలో వ్యాపార, వాణిజ్య సంఘాల వారు, విద్యావంతులు, మేధావులు భాగస్వామ్యం కావాలన్నారు. అదేవిధంగా వెంకటాద్రి పాలెంలో స్వచ్చదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో మొక్కలను నాటి ఇంకుడుగుంతలను తీశారు. అనంతరం విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణి చేశారు. కార్యక్రమంలో రైస్‌మిలటర్లర్స్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు కృషి చేస్తా

- రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి చైర్మెన్ బండ్రు శోభారాణి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

వెనకబడిన ఆలేరు నియోజకవర్గ అభివృద్ధి కొరకు, ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటుతో పాటు, గంధ మల్ల రిజర్వాయర్ నిర్మాణం కొరకు శక్తివంచన లేకుండా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యతో కలిసి పనిచేస్తానని రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్మెన్ బండ్రు శోభారాణి అన్నారు. మహిళా సహకార అభివృద్ధి చైర్మెన్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటిసారిగా ఆలేరుకు రావడంతో కాంగ్రెస్‌శ్రేణులు,అభిమానులు ఆమె ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మదర్‌డెయిరీ హాలులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు.ఈ ప్రాంత బిడ్డగా వెనకబడిన ఆలేరును అని రంగాల్లో ముందుంచడం తన బాధ్యత అని తెలియజేశారు. రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కొరకు గతంలో తను పనిచేశానని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా పనిచేసిన ప్రస్తుత మాజీ ఎమ్మెల్యే సునీత రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించి అమలు చేయలేకపోయారన్నారు. మహిళా అభివృద్ధి సంక్షేమం ద్వారా నెల 12వ తేదీ నుండి మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు, ఈ ఆటోస్‌ని ప్రభుత్వం కొత్త పథకాన్ని ప్రారంభించనున్నదని తెలిపారు.ముందుగా మహిళలకు ఆటో నడిపేలా శిక్షణ ఇస్తామని తెలియజేశారు. ముందుగా 100 మంది మహిళలను ఎంపిక చేసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఆటోలను పంపిణీ చేస్తామన్నారు. అనంతరం బండ్రు శోభారాణిని ఆలేరు మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య, పురపాలక కమిషనర్ కె.లక్ష్మీ శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల, పట్టణ మహిళా అధ్యక్షురాలు గ్యాదపాక దీప, అనిత, నాయకులు కందగట్ల నరేందర్, మల్రెడ్డి సామిరెడ్డి, ఎండి సలీం, అరెరాములు, దడిగె ఇస్తారి, బండా శ్రీనివాస్, అయిల లత, నర్సింహులు, సంతోష్, ఎండి రఫీ, ఎండి.గౌస్ పాల్గొన్నారు.





క్రీడలను ప్రారంభించిన న్యాయమూర్తి జయరాజు

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి కోర్టు ప్రాంగణంలో 15 ఆగష్టు, 2024 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భువనగిరి న్యాయవాదులసంఘం ఆధ్వర్యంలో క్రీడల పోటీలను యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు శుక్రవారం ప్రారం భించారు.ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసానికి, శారీరక దృఢత్వానికే కాకుండా అందరి మధ్య స్నేహశీలతను పెంపొం దిస్తుందన్నారు.న్యాయశాఖలో ఉన్నవారికి మానసిక ఒత్తిడి ఎక్కువగా ఉంటుందన్నారు. భువనగిరి న్యాయవాదుల సంఘాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి డి.నాగేశ్వర్ రావు, అదనపుజూనియర్ సివిల్‌జడ్జి జి.కవిత, న్యాయ వాదుల సంఘం అధ్యక్షులు బి.హరినాథ్, న్యాయ వాదులు,కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

మిల్లర్లు సీఎంఆర్ డెలివరీ ధాన్యాన్ని పూర్తి చేయాలి

- డీఎస్ఓ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ -కొండమల్లేపల్లి

పార్ బాయిల్డ్ రైస్ మిల్లుల నిర్వాహకులు సకాలంలో సీఎంఆర్ డెలివరీ ధాన్యాన్ని వెంటనే పూర్తి చేసి ఎఫ్‌సిఐకి రైస్‌ను అందించాలని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండలంలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామం వద్ద ఉన్న సాయి వెంకటేశ్వర పార్ బాయిల్డ్ రైస్ మిల్లును సందర్శించి వరి ధాన్యాన్ని పరిశీలించి మిల్లర్లకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ 2022- 23 సంవత్సరం, రబీ 23- 24 సంవత్సరాల సంబంధించినటువంటి వరి ధాన్యాన్ని సిఎంఆర్ డెలివరీని తొందరగా పూర్తి చేయాలన్నారు. వానాకాలం సీఎం ఆర్ డెలివరీ 51 శాతం పూర్తయిందని రబీ సీజన్ సంబంధించినటువంటి సీఎంఆర్ డెలివరీ 67శాతం పూర్తయిందన్నారు. సీఎఆర్ డెలివరీ విషయంలో నల్గొండ జిల్లా ముందుందని 2022- 23 రబీ సీజన్‌కు సంబంధించిన అమౌంట్ రేమిట్ చేసే విషయంలో రాష్ట్రంలోనే నల్లగొండ జిల్లా ముందుందన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ డిటిసిఎస్ హనుమంతు శ్రీనివాస్ గౌడ్, పెదవురా డిటిసి ఎస్ ముక్తా అలీ, మిర్యాలగూడ ఆర్ఐ సి.ఎస్ వెంకటేశ్వర్లు, దేవరకొండ కొండమల్లేపల్లి రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు సముద్రాల వెంకన్న తదితరులు ఉన్నారు.



రోగులకు పండ్లు పంపిణీ

నవతెలంగాణ-నాంపల్లి

నటుడు సూపర్ స్టార్ మహేష్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం నాంపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మహేష్ బాబు ఫ్యాన్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు ఎస్.కె చాంద్ పాషా ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఖాదర్, శివ, లక్ష్మయ్య ఉస్మాన్, అభి, పవన్, తదితరులు పాల్గొన్నారు.



54 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని సిరిపురం గ్రామ శివారులోని ఒక వ్యవసాయ బావి వద్ద 180 తెల్లప్లాస్టిక్ బస్తాలలో అక్రమంగా నిల్వ చేసిన 54 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని విజిలెన్స్ అండ్ సివిల్ సప్లై అధికారులు శుక్రవారం పట్టుకున్నారు.పక్క సమాచారంతో దాడి చేసి పీడీఎఫ్ బియ్యంగా గుర్తించి సీజ్ చేశామని, బియ్యాన్ని నిల్వచేసిన వ్యక్తి మహేందర్‌గా గుర్తించి నమోదు చేశామని విజిలెన్స్ సీఐ గౌస్, సివిల్ సప్లై డీటీ బాలమణి తెలిపారు.

చెడువ్యసనాలకు దూరంగా ఉండాలి: ఎస్సై

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

చెడు వ్యసనాలకు యువత, విద్యార్థులు దూరంగా ఉండాలని ఎస్సై క్రాంతికుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోజిఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం గంజాయి ,డ్రగ్స్ నిర్మూలన, మహిళల రక్షణ, సోషల్ మీడియా ప్రభావం అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు,యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు.ఎక్కడైనా గంజాయి డ్రగ్స్ అమ్మిన తీసుకున్న కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.జిల్లాలో ఎస్పి శరత్ చంద్ర పవర్ మిషన్ పరివర్తన అనే పేరుతో కార్యక్రమాన్ని రూపొందించారని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ నర్సిరెడ్డి ,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ ,డివైఎఫ్ఐ జిల్లా నాయకులు అమనగంటి వేణు ,ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి రవీందర్ ప్రజాసంఘాల నాయకులు చెరుకు పెద్దులు చింతపల్లి బయన్న, దండు రవి, ఆమనగంటి ఐలయ్య డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు అరుణ్ వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.



ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి

- మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్, డైరెక్టర్ వీపీ గౌతం

నవతెలంగాణ-హుజూర్‌నగర్



ఆదర్శ కాలనీలోని ఇండ్ల నిర్మాణాల త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ మరియు డైరెక్టర్ విపి గౌతం అన్నారు శుక్రవారం హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని రామస్వామి గట్టు వద్ద నిర్మిస్తున్న ఇండ్ల నిర్మాణాలను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మరియు డైరెక్టర్ మాట్లాడుతూ కూలీలను పెంచి నిర్దేశించిన సమయానికి నిర్మాణాలను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని అన్నారు. కొన్ని గోడలలో ఇటికలు డ్యామేజ్ అయ్యాయని వాటిని తొలగించి కొత్త వాటితో గోడలు నిర్మించాలని స్లాబులు మొదలుపెట్టని ఇండ్లకు త్వరగా స్లాబ్ వేయుటకు మెటీరియల్స్ స్కూల్ నిర్మాణం స్లాబ్ మెటీరియల్స్ కూలీలను ఎక్కువ మొత్తంలో ఏర్పాటు చేయాలని స్లాబ్ పూర్తయిన వాటికి వెంటనే నాణ్యమైన ఇసుక సిమెంటు ఉపయోగించి నిర్మాణాలు చేపట్టాలన్నారు. మౌలిక సదుపాయాలు త్వరగా ఏర్పాటు చేయాలన్నారు. కలెక్టర్ అలాగే హౌసింగ్ ఎస్సీ ప్రతి శుక్రవారం సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు. 20160 ఇండ్ల నిర్మాణాల పూర్తికి 74.8 కోట్లు కేటాయించటం జరిగిందని ఇప్పటివరకు 10 కోట్ల రూపాయలను విడుదల చేయటం జరిగిందని మిగిలినవి దశలవారీగా పనులు పూర్తి అవ్వగానే నిధులను వెంటనే మంజూరు చేయటం జరుగుతుందని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 135 బ్లాక్లలో 20160 నిర్మాణాలను మొదలు పెట్టడం జరిగిందని ఇప్పటివరకు 560 పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్ ఏఈఈ వెంకట దాస్ రెడ్డి ఆర్డీవో శ్రీనివాస్ మున్సిపల్ చైర్మన్ అర్చన రవి వైస్ చైర్మన్ సంపత్ రెడ్డి హౌసింగ్ డిఇ విజయ సింగ్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి కాంట్రాక్టర్ విజయ్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలపై గంగమ్మతల్లి ఆశీస్సులుండాలి

- కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి

నవతెలంగాణ-చిలుకూరు



ప్రజలకు ఎల్లప్పుడూ గంగమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు శుక్రవారం మండలంలోని సీతారామపురం గ్రామంలో నూతనంగా గంగమ్మ తల్లి దేవాలయాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ గంగమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలు ఎల్లవేళలా సుభిక్షంగా ఉండాలని కోరారు నిరంతరం పాడిపంటలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలన్నారు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు దాదాపుగా 1000 మందికి అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కుర్ర వెంకటయ్య కుర్ర అచ్చయ్య పల్లా ఉపేందర్ పులగం లక్ష్మీనారాయణ తోడేటి సత్యనారాయణ పాపారావు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ విధానాలను వ్యతిరేకించండి

నవతెలంగాణ-కోదాడరూరల్

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మికవ్యతిరేక, కార్పొరేట్‌అనుకూల విధానాలకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు చేయాలని రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం క్విట్ ఇండియా డే సందర్భంగా రైతు కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఎస్‌కేయం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన రహదారిపై నిరసన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రైతువ్యతిరేక చట్టాలు తీసుకొచ్చి రైతులను తీవ్ర ఇబ్బందులు గురిచేస్తుందన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలను వెనక్కు తీసుకోవాలని లేనట్లయితే ఐక్య కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు, ప్రజా సంఘాల నాయకులు దాసరి శ్రీనివాస్, శరభంద రెడ్డి,వెంకన్న, నాగరాజు, రాంబాబు, వీరబాబు, ఉపేందర్, తిరపయ్య, ఏడుకొండలు పాల్గొన్నారు.



గ్రామాల్లో స్వచ్ఛదనం-పచ్చదనం

నవతెలంగాణ-మునగాల

మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం అధికారులు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంని ర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ వలిగొండ ఆంజనేయులు ఎంపిడిఓ రమేష్ దీన్ దయాళ్ పాల్గొని మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటేందుకు ముందుకు రావాలన్నారు. నాటి ప్రతిమొక్కను బతికించాలన్నారు. ఈ కార్యక్రమంలో మునగాల పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, ఎపిఓ, వివిధ గ్రామాల ఫీల్డ్ అసి స్టెంట్లు, అంగన్వాడీ టీచర్స్, ఆశకార్యకర్తలు, హెచ్ఎంలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కళాశాలలో అదనపు గదుల నిర్మాణానికి ప్రతిపాదనలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ జూనియర్ కళాశాలలో అదనపు గదుల నిర్మాణం కోసం సంబంధిత అధికారులు శుక్రవారం కళాశాలకు వచ్చి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ భీమార్జున్ రెడ్డి తెలియజేశారు. ఈనెల 6న రాష్ట్ర భారీ నీటపారుదల మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి డిగ్రీ జూనియర్ కళాశాలలో సందర్శించి అక్కడ సమస్యలను తెలుసుకున్నారు. దానిలోభాగంగా కళాశాలలో అదనపు గదుల అవసరాన్ని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. దీంతో మంత్రి ఆదనము గదుల నిర్మాణానికి ప్రతిపాదనను సిద్ధం చేయాలని ఆదేశాలు ఇచ్చారు. దాంట్లో భాగంగా సంబంధిత అధికారులు కళాశాలకు వచ్చి అదనపు గదుల నిర్మాణాల కొలతలు బ్లూ ప్రింట్లు తదితర విషయాలను ప్రతిపాదనను సిద్ధం చేసి మంత్రికి మరియు ఉన్నత అధికారులకు పంపిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పిఆర్ఓ కోట రామిరెడ్డి టిపిసిసి జాయింట్ సెక్రెటరీ అజీజ్ పాషా సమ్మెట సుబ్బరాజు డిగ్రీ ఇంటర్ కళాశాల ప్రిన్సిపల్ పాల్గొన్నారు.

ఆశాను దూషించిన అధికారిని సస్పెండ్ చేయాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల



ఆశా వర్కర్‌ను అసభ్య పదజాలంతో దూషించిన అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నేరేడుచర్ల పట్టణ కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో ఆయన మాట్లాడారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి యుపిహెచ్ హాస్పిటల్‌లో జరిగిన ఆశాల మీటింగ్లో హాస్పిటల్ సూపర్వైజర్ మధు సమ్మక్క అనే ఆశ వర్కర్‌ను అసభ్యకరంగా దుర్భాషలాడిన ఘటనకు నిరసనగా నేరేడుచర్ల పట్టణ కేంద్రంలో ధర్నా చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశాలు తులసి, మంజుల, ధనలక్ష్మి, స్వప్న, లక్ష్మీ, విజయ రాణి, జ్యోతి, సుకన్య, సునీత, యశోద ,రజిత ,స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

నలంద డిగ్రీ, అరవిందో జూనియర్ కళాశాలల్లో బోనాలు

నవతెలంగాణ-చౌటుప్పల్



పట్టణకేంద్రంలోని నలంద డిగ్రీ, అరవిందో జూని యర్ కళాశాలలో శుక్రవారం విద్యార్థినులు బోనాల పండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు బోనాలు ఎత్తుకొని ఆటపాటలతో డప్పు చప్పుళ్లతో పట్టణ వీధులగుండా ప్రదర్శన నిర్వహించారు.అనంతరం గ్రామ దేవతలకు నైవేద్యం సమర్పించారు.కళాశాల కరస్పాండెంట్ వల్లమల రాజశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక అస్థిత్వాన్ని నిలిపే తెలంగాణ సంప్రదాయం బోనాలు అన్నారు. ఈ కార్యక్రమంలో నలంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పోలు విష్ణుకుమార్, అరవిందో కళాశాల ప్రిన్సిపాల్ చిలివేరు దుర్గయ్య, డైరెక్టర్లు వాలుగొండ శ్రీనివాస్, కట్టెల లింగస్వామి, అధ్యాపకులు శీనప్ప, లింగయ్య, నాగలక్ష్మీ, రాములు, మహేశ్, చంద్రశేఖర్, మాధవి, శివప్రసాద్, ప్రియాంక, శంకర్ పాల్గొన్నారు.

ప్రతి గ్రామంలోనూ మంచినీళ్లు వచ్చేలా చర్యలు తీసుకోవాలి

- **ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ భవాని**

నవతెలంగాణ- మాదుగులపల్లి



ప్రతి గ్రామంలోనూ మంచినీళ్లు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ భవాని అన్నారు. మండల కేంద్రంలో గల ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డబ్ల్యూఎస్ ఏఈ భవాని మాట్లాడుతూ గ్రామాలలో మంచినీటి పరిస్థితి పై అడిగి మండలంలోని ప్రతి గ్రామంలో మంచినీటి కొరత లేకుండా చూసుకునే బాధ్యత కార్యదర్శులపై ఉందని వారు విధిగా ప్రతి గ్రామంలో మంచినీళ్లు వచ్చేలా చూసుకోవాలని కోరారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

నవ తెలంగాణ- మిర్యాలగూడ రూరల్

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలోని ఖాళీ స్థలంలో శుక్రవారం చోటుచేసుకుంది. రూరల్ ఎస్సై నరేష్ తెలిపిన వివరాల ప్రకారం... మిర్యాలగూడ రైల్వే స్టేషన్ సమీపంలోని ఖాళీ స్థలంలో గుబురు చెట్ల మధ్య వ్యక్తి చనిపోయినట్లు స్థానికులు గమనించి స్థానిక కౌన్సిలర్ కమిటీ సమాచారం అందించడంతో పోలీసులు అక్కడికి వెళ్లి పరీక్షించారు. వ్యక్తికి సుమారు 50 ఏండ్ల వయస్సు ఉంటుంది. , మృతదేహం పక్కన ప్లాస్టిక్ చేతి సంచిలో ఒక లీటర్ పురుగుల మందు డబ్బా ఉంది. అతను 15 నుంచి 20 రోజుల క్రితం పురుగుల మందు తాగి అక్కడే చనిపోయాడు. మృతుని ఒంటిపై తెలుపు ఫుల్ చొక్కా, లైట్ గ్రీన్ పూల డిజైన్లు ధరించి ఉన్నాడు. . నల్గొండ నుంచి వచ్చిన క్లూస్‌టీం వాళ్ళు శవాన్ని పరిశీలించారు. స్థానిక కౌన్సిలర్ కమిలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని స్థానిక ఏరియా ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచారు. మృతుని వివరాలు తెలిసినట్లయితే రూరల్ పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని పేర్కొన్నారు.

భారత హాకీ జట్టుకు గ్రీన్ గ్రోవ్ విద్యార్థుల అభినందనలు

నవతెలంగాణ- చిట్యాల

పారిస్ ఒలంపిక్స్ లో భారత హాకీ జట్టు కాంస్య పతకం సాధించిన సందర్భంగా చిట్యాల మండల పరిధిలో ఉన్న గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో భారత హాకీ జట్టుకు ఘనంగా అభినందనలు తెలిజేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ పారిస్ ఒలంపిక్స్ లో భారత జాతీయ క్రీడ అయినా హాకీ లో భారత హాకీ జట్టు కాంస్య పతకం సాధించటం దేశానికి ఎంతో గర్వ కారణమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మెన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి పాఠశాల డైరెక్టర్ గోపాల్ రెడ్డి , ఏ ఒ పోల గోవర్ధన్ వ్యాయామ ఉపాధ్యాయుడు, హాకీ సీనియర్ క్రీడ కారుడు గంగాపురం రాము పాల్గొన్నారు.

స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం

నవతెలంగాణ- చిట్యాల

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను విజయవంతం చేయాలని చిట్యాల ఎంపీడీఓ ఎస్పీ జయలక్ష్మి పేర్కొన్నారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో శుక్రవారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమ ముగింపు కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో గ్రామంలో పలు కార్యక్రమాలకు సహకరించిన సుంకరగోని నర్సింహ్మా, ఈదుల శేఖర్లను ఆమె సన్మానించి అభినందించారు. ఆనంతరం విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అమె అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మాధవి, గ్రామ పంచాయతీ కార్యదర్శి సిద్ది వీర సోమయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ మర్రి రమేష్, నాయకులు కోనేటి యాదగిరి, పల్లపు బుద్దుడు, తదితరులు పాల్గొన్నారు.

దళిత మహిళ సునీత పై దాడికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి

నవతెలంగాణ- దేవరకొండ

దళిత మహిళ సునీత పై జరిగిన దాడికి కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, సామాజికవేత్త డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు .షాద్ నగర్ పోలీస్ స్టేషన్ లో దొంగతనం పేరుతో దళిత మహిళపై అమానుషంగా దాడి చేసిన డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ రామిరెడ్డి ని సర్వీస్ నుండి తొలగించాలన్నారు. కేవలం సస్పెండ్ చేసి, హెడ్ క్వార్టర్ కు అటాచ్ చేస్తే కుదరదన్నారు.ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలన్నారు .ఆయన పై హత్య కేసు నమోదు చేసి బాధిత దళిత మహిళ కు ప్రభుత్వం వెంటనే 25 లక్షల నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి చోల్లేటి భాస్కరాచారి, స్వర్ణకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి కూరెళ్ళ కృష్ణ చారి పాల్గొన్నారు.

మన్నెం రంజిత్ యాదవ్ పుట్టినరోజు వేడుకలు

నవతెలంగాణ -మాదుగులపల్లి

మండలంలోని అభంగాపురం గ్రామంలో యువ మోర్చా నాగార్జునసాగర్ అసెంబ్లీ కన్వీనర్ కడియం సైదులు ఆధ్వర్యంలో శుక్రవారం ఉన్నత పాఠశాలలో రంజిత్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.అనంతరం గ్రామ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్,పెన్నులు,పెన్సిల్లు అంగన్వాడి విద్యార్థులకు పలకలు పంపిణీచేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ వనపట్ల సుశీల,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాలకు బుక్స్, పెన్నులు,పెన్సిళ్లు,పలకలు బహుకరించినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బొమ్మ కంటి శ్రీకాంత్, పగిళ్ల నవీన్,మీసాల సందీప్,కడియం సుధాకర్,రాయించు వెంకటయ్య, రాయించు సైదమ్మ,రంజిత్ యాదవ్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర: మండలంలో బీజేపీ రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ పుట్టినరోజు శుక్రవారం బీ జేపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు కుంటిగొర్ల రాజశేఖర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ లో పండ్ల పంపిణీ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఎస్టీ మోర్చా నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ పాల్తి శంకర్ నాయక్, బిజెపి సీనియర్ నాయకులు చిట్టిమల్ల సరేష్, పెద్దవూర మండల ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన ఆంజనేయులు, బీజేవైఎం యువ మోర్చా మండల అధ్యక్షుడు ఖమ్మంపాటి రవి, బూత్ అధ్యక్షుడు ఈట ప్రభాకర్, నాయకులు తరి పెద్ద నాగయ్య, ఎస్టీ మోర్చా పెద్దవూర మండల ఉపాధ్యక్షుడు దేగావత్ జగన్ నాయక్, కోమల వెంకట్, పల్లెబోయిన రవిందర్, తదితరులు పాల్గొన్నారు.

ఐదుగురు గంజాయి నిందితుల అరెస్టు

- **90 వేల విలువైన 3.5 కేజీల గంజాయి, నాలుగు సెల్ ఫోన్లు, ఒక ఆటో స్వాధీనం**
- **వివరాలు వెల్లడించినడీఎస్పీ**

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్



గంజాయి అమ్ముతున్న ఐదుగురు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.90వేల విలువైన 3.5కేజీల గంజాయి, నాలుగు సెల్‌ఫోన్లు, ఒక ఆటో స్వాధీనం చేసుకున్నట్టు డీఎస్పీ శివరాంరెడ్డి తెలిపారు. ఈ నెల3న జరిగిన ఓ సంఘటనకు సంబంధించిన నిందితులను వెతుకుతుండగా శుక్రవారం నల్గొండ పట్టణంలోని బొట్టుగూడ వద్ద గంజాయి అమ్ముతున్నారని సమాచారం రావడంతో నల్గొండ వన్ టౌన్ ఎస్ఐ శంకర్ సిబ్బందితో అక్కడికి వెళ్లారు. ఆటోలో ఉన్న నల్లగొండ పట్టణంలోని వివిధ ప్రాంతాలకు చెందిన చెందిన మహమ్మద్ అబ్దుల్ సమద్, గొట్టేముక్కుల లక్ష్మణ్, మహమ్మద్ అబ్దుల్ అమర్, కత్తుల అఖిల్ అలియాస్ చంటి, వల్లపు శివను పట్టుకొని విచారించచారు. వీరందరూ ఒక ముఠా గా ఏర్పడి రెండేండ్ల నుండి గుట్టు చప్పుడు కాకుండా గంజాయిని విక్రయిస్తున్నారు. ధూల్ పేట నుండి తక్కువ ధరకు తెచ్చి, అందులో కొంత మొత్తం వారు వాడుకుంటూ మిగిలిన దానిని నల్గొండ పట్టణంలో అవసరం ఉన్న వ్యక్తులకి ఎక్కువ ధరకు అమ్ముతూ వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తున్నారు. అంతేకాకుండా గత 3వతేదీన ఈ ఐదుగురు గంజాయి తాగి, మత్తులో ఆటోలో తిరుగుతుండగా ఆవులు తరలిస్తున్న వాహనాలు కనపడగానే ఆటోను వాహనాలకి అడ్డం గా పెట్టి వారిని బెదిరించి వారి వద్ద ఉన్న రూ.4000 , సెల్ ఫోన్ తీసుకొని ఆటోలో పారిపోయారరు. వారి వద్ద నుండి 3.5 కేజి ల గంజాయి, నాలుగు సెల్ ఫోన్లు, ఒక ఆటో ను స్వాధీనం చేసుకొని వాటిని సీజ్ చేసి వారిని రిమాండ్ కి తరలించారు. వీరందరూ గతంలో రకరకాల నేరాలు చేసి జైలు జీవితం అనుభవించిన వాళ్లు. అయినకూడా వారు తమ పంథా ను మార్చుకోకుండా సంఘ వ్యతిరేఖ కార్యకాలపాలు కొనసాగిస్తున్నారని డీఎస్పీ తెలిపారు. కేసును అతి తక్కువ కాలంలో ఛేదించిన డీఎస్పీ శివరాం రెడ్డి, వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఎస్ఐ శంకర్, సిబ్బంది షకీల్, శ్రీకాంత్ తదితరులను ఎస్పీ అభినందించారు.

అమ్మనబోలులో.. కీడు పట్టింది...

- **నెల రోజుల్లోనే 20 మంది చనిపోయారని ఊరు విడిచిన గ్రామస్తులు**

నవతెలంగాణ- నార్కట్‌పల్లి



మండల పరిధిలోని అమ్మనబోలు గ్రామంలో నెల రోజుల్లోనే 20 మందికి పైగా చనిపోయారని, ఊరికి కీడు పట్టిందని గ్రామస్తులు ఊరు విడిచి.. వనవాసం వెళ్లిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ప్రతి 10 ఏండ్లలో ఒక్కోసారి జులై ,ఆగస్టు ,సెప్టెంబర్ నెలలో 20 నుంచి 30 మంది చనిపోతున్నారని, అదే తరహాలో గత నెలలో 20 మందికి పైగా చనిపోయినట్లు గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామంలో అందరూ ఏకమై ప్రభుత్వ కార్యాలయాలకు, పెట్రోల్ బంకులు, దుకాణ సముదాయంతో పాటు గ్రామస్తులందరూ ఇంటికి తాళం వేసి వనవాసం వెళ్లారు. గ్రామానికి పట్టిన కీడు వదులుతుందని నమ్మకంతో గ్రామం విడిచినట్లు పేర్కొంటున్నారు.

రేషన్ షాపుల తనిఖీ

నవతెలంగాణ- నల్గొండ కలెక్టరేట్



నల్లగొండ ఎన్ ఫోర్స్ టీం, హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ టీం ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లాలోని 40 రేషన్ షాప్ లను శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు మాట్లాడుతూ రేషన్ డీలర్లు కార్డుదరుల నుండి బియ్యం కొనుగోలు చేసినట్లు తేలితే వారికి గుర్తింపును రద్దు చేసి అదేవిధంగా వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.కార్డుదారులు కూడా విధిగా రేషన్ బియ్యాన్ని విక్రయించినట్లయితే వారి పైన కూడా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. సమయానికి అనుగుణంగా రేషన్ షాపులను తెరిచి ఉంచాలని ప్రజలకు ఇబ్బంది కలగకుండా బియ్యం సరఫరా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్ఫోర్స్మెంట్ టీం అధికారులు దీపక్, జావిద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, తెలంగాణ స్టేట్ సివిల్ సప్లై టాస్కోర్స్ టీం అధికారులు అంజయ్య , చారి, పుల్లయ్య లింగస్వామి పాషా పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

నవ తెలంగాణ-మిర్యాలగూడ రూరల్

పట్టణంలోని మిర్యాలగూడ సబ్ స్టేషన్ నుంచి వచ్చే 11కేవి అశోక్‌నగర్, హౌసింగ్‌బోర్డు ఫీడర్ల కింద నేషనల్ హైవేటవర్లు నిర్మించడానికి విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏఏఈలు కె.వెంకట్‌రెడ్డి, ఎస్.వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు ఉదయం 8గంటల నుంచి 10గంటల వరకు పీడర్ల పరిధిలోని అశోక్‌నగర్, ఎన్ఎస్పీ క్యాంప్, వాసవినగర్, సంతోష్‌నగర్, హనుమాన్‌పేట, వినోబానగర్, రెడ్డికాలనీ, ముత్తిరెడ్డికుంట, సుందర్‌నగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

సీఎం రిలీఫ్ ఫండ్‌తో పేదలకు ఆసరా

- **కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి**

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు ఆసరాగా నిలుస్తుందని నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శుక్రవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో బుద్ధారం, అప్పాజీపేట, నర్సింగ్ బట్ల గ్రామాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు మాజీ జెడ్పీటీసి వంగూరి లక్ష్మయ్యతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు ఆర్థిక తోడ్పాటు అందిస్తుందని అన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజలకు మంత్రి కోమటిరెడ్డి సహకారంతో అవసరమైన వైద్యం,సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహకారం అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మందడి శ్రీనివాస్ రెడ్డి, జూలకంటి సైదిరెడ్డి, పోలే విజయకుమార్, గంగుల సైదులు, మాజీ ఎంపిటిసి రాపర్తి సతీష్, నర్సింగ్ బట్ల మాజీ ఎంపీటీసీ జకిర తాజావుద్దీన్, చామకూరి అశోక్ , కోట్ర జగన్, చామకూరి వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

నాయకునిగా ఎదగడానికి యువజన కాంగ్రెస్ పునాది

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

కాంగ్రెస్ పార్టీలో నాయకునిగా ఎదగడానికి యువజన కాంగ్రెస్ పునాది లాంటిదని నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి అన్నారు.శుక్రవారం నల్గొండ లోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి యువజన కాంగ్రెస్ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో నాయకునిగా ఎదగడానికి యువజన కాంగ్రెస్ పునాది లాంటిదని, క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలను పార్టీకి అందిస్తుందన్నారు. ప్రస్తుతం పార్టీలో ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేలంతా మొదట్లో యువజన కాంగ్రెస్ లో పనిచేసిన వారేనని అన్నారు. యువజన కాంగ్రెస్ లో కష్టపడి పనిచేసిన వారందరికీ తగిన గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. ఎంతో చరిత్ర కలిగిన యువజన కాంగ్రెస్లో పని చేయడం గొప్ప విషయం అన్నారు. తాను కూడా యువజన కాంగ్రెస్ నుంచి వచ్చిన వ్యక్తినేనని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీటిని యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలంతా ప్రజల్లోకి తీసుకెళ్లి అర్హులైన వారికి అందే విధంగా చూడాలన్నారు. పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి వంగూరి లక్ష్మయ్య, జూలకంటి సైదిరెడ్డి, గోలి రవి, యువజన కాంగ్రెస్ నాయకులు మామిడి కార్తీక్, పాదం అనిల్, కంచర్ల ఆనంద్ రెడ్డి, బోరిగ రంజిత్, అజారుద్దీన్, నరేష్ పటేల్, దాసరి విజయ్, సయ్యద్ తఫ్రేజ్, దాసరి రవి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ క్రైమ్,ఈవ్‌టీజింగ్‌లపై అవగాహన

మిర్యాలగూడరూరల్ :పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జప్తి వీరప్పగూడెంలో షీటీం ఎస్సై రువ్వ కోటేష్, ఎస్ఐ షరీఫ్ లు సైబర్ క్రైమ్, ఈవిటీజింగ్ లపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలని, సైబర్ నేరాలు చిన్నపిల్లల ద్వారానే ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ఎవరైనా మిమ్మల్ని ఇబ్బంది పెడితే 100 నెంబర్ కు ఫోన్ చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు గుడిపాటి కోటయ్య ఉపాధ్యాయులు పోరెడ్డి జగదీశ్వర్ రెడ్డి, ఒట్టే మాధవి, నారాయణ చంద్రకళ, రవి పాల్గొన్నారు

పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలి

నవతెలంగాణ-అర్వపల్లి

పర్యావరణ పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని స్పెషల్ ఆఫీసర్ బిచ్చు నాయక్ అన్నారు. మండల పరిధిలోని కొమ్మాల గ్రామంలో స్వచ్ఛదనం-పచ్చదనం 5వరోజు కార్యక్రమంలో భాగంగా డ్రైడే వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కారుదర్శి నారాయణమూర్తి, వైద్యసిబ్బందులు సరస్వతి, వాణీశ్రీ, ఎం .శ్రీనివాస్, కవిత, రోజా మరియు శిగ యాదమ్మఫీల్డ్ అసిస్టెంట్ శైలజ, గ్రామపంచాయతీ సిబ్బందులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టీషర్టులు, డిక్షనరీలు అందజేత

నవతెలంగాణ-అర్వపల్లి

మండల పరిధిలోని జాజిరెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం 175 మంది విద్యార్థులకు టీషర్టులను, డిక్షనరీలను మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బండ్లగూడ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గంట రవీందర్ అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు అందజేయడం చాలా సంతోషకరమని పాఠశాల అభివృద్ధికి మరింత కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సోమయ్య బింగి కృష్ణమూర్తి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'యువత స్వయం ఉపాధి వైపు మొగ్గు చూపాలి'

నవతెలంగాణ-నాగారం

యువత స్వయం ఉపాధి వైపు మొగ్గు చూపాలని ఎస్సై ఐలయ్య అన్నారు. శుక్రవారము మండల కేంద్రానికి చెందిన వంగూరి అంజి యాదవ్ హెచ్‌పీ పెట్రోల్ బంకు ఎదురుగా జనగాం సూర్యాపేట ప్రధాన రహదారి వెంట నూతనంగా న్యూ హైదరాబాది అమృత తుల్య బెల్లం టీ సెంటర్‌ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఏఎస్ఐ వెంకట్ రాములు, యలమకంటి సోమయ్య, భయ్యం వెంకన్న, కన్నెబోయిన మల్లేష్, కూర వెంకన్న, వంశీ, యాదగిరి, కన్నెబోయిన బద్రి, శ్రవణ్, కత్తుల, వెంకన్న, చిన్న ఉప్పలయ్య పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ మండల అధ్యక్ష అభ్యర్థి ప్రచారం

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

యువజన కాంగ్రెస్ ఆత్మకూర్ మండల అధ్యక్షునిగా పోటీ చేస్తున్న మల్లెపాక అనిల్ శుక్రవారం మండలంలోని ఏపూర్ గ్రామంలో ప్రచారం నిర్వహించారు. సూర్యాపేట అసెంబ్లీ అధ్యక్షులుగా పోటీ చేస్తున్న మిర్జా కలీముల్లా బేగ్ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా పోటీ చేస్తున్న ఎలిమినేటి అభినయ్ జిల్లా కార్యదర్శిగా పోటీ చేస్తున్న అభ్యర్థి నల్లెడ మాధవరెడ్డి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా పోటీ చేస్తున్న ఆయనను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ దామిడి రమేష్ రెడ్డి ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు దామిడి రాజు, ఉపాధ్యక్షుడు శ్రీరంగం, బుడిగ లింగయ్య, గొట్టెముక్కుల మల్లారెడ్డి , పరికపల్లి ,వెంకటేష్ ,షరీఫ్ ,మధుసూదన్ పాల్గొన్నారు.

ఆరోగ్య పారిశుద్ధ్య పోషణ కమిటీపై సమావేశం

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపాలిటీలో శుక్రవారం పట్టణ ఆరోగ్య పారిశుద్ధ్య కమిటీ సమావేశం మున్సిపల్ చైర్మన్ శాగంటి అనసూయ రాములు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డుల వారిగా సమస్యలు కమిటీకి అందజేశారు. ఒకటో వార్డులో గుగులోతు లాల్‌సింగ్ ఇంటి పక్కన మురికి కాలువలో నీరు నిల్వ ఉండడం 2. 14 వ వార్డులో వంగపల్లి నర్సయ్య ఇంటిముందు వాటర్ పైప్ లైన్ లీకేజీ 3.15వ వార్డులో పాస్తాం అంజమ్మ ఇంటిముందు మురికి కాలువలో చెత్తాచెదారం పేరుకుపోయి నీరు వెళ్లకపోవడం లాంటి సమస్యలపై చర్చించి సమస్యలు వెంటనే తీర్చాలని అధికారులకు మరియు వార్డ్ ఆఫీసర్లకు మున్సిపల్ చైర్ పర్సన్ ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామ దుర్గా రెడ్డి, మేనేజర్ బుచ్చిబాబు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.

నూతన గదుల నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-చింతలపాలెం

మండల కేంద్రంలోని శ్రీ ఉమామహేశ్వర, ఆంజనేయ స్వామి వార్ల సన్నిధిలో భక్తుల సౌకర్యార్థం నూతన గదుల నిర్మాణం కొరకు పూజారి మహేష్ శర్మ ఆధ్వర్యంలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడమైనదని ఆలయ చైర్మన్ అంబటి రామకృష్ణ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సైదిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు గుజ్జుల నరేందర్ రెడ్డి, మండల యూత్ ప్రధాన కార్యదర్శి చింతిరాల సురేందర్, సిపిఐ మండల కార్యదర్శి రవి, మోర్తాల సీతారెడ్డి, అమరబోయిన శ్రీనివాస్ యాదవ్, చిత్తలూరి వీరబాబు, అంకరాజు, గుజ్జుల కోటిరెడ్డి, చిలక యేసు, రాజు, వెంకటరెడ్డి, కారంగుల హుస్సేన్, వీరస్వామి, చిలకల శ్రీనివాసరెడ్డి, గోవిందరెడ్డి,సంజీవరెడ్డి, ఎల్‌విసి నరేందర్ రెడ్డి, లచ్చిరెడ్డి, సుధాకర్ రెడ్డి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-చివ్వెంల

మండల కేంద్రంలో శుక్రవారం పలు గ్రామాలకు చెందిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పీఏసీఎస్ చైర్మెన్ మారినేని సుధీర్ రావు లబ్ధిదారులకు అందజేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు రౌతు నరసింహారావు, హనుమంతరావు, శిగ వీరస్వామి, నాయకులు గుద్దేటి చిన్న వెంకన్న, మండల తెలంగాణ యువజన సంఘం అధ్యక్షులు చెరుకు నగేష్, శిగ ప్రసాద్ పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కేరళ వరద బాధితులకు విరాళాలు సేకరణ

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో కేరళ వయనాడ్ వరద బాధితులకు ఆర్థిక సహకారం అందించాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి,చిరిక అలివేలు శుక్రవారం పిలుపునిచ్చారు.శు క్రవారం ఆయన మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలకు వందలాది మంది ప్రాణాలు పోయాయని,కోట్ల ఆస్తినష్టం జరిగిందని వారికి అండగా నిలబడాలని, చౌటుప్పల్



మున్సిపాలిటీలో జాతీయ రహదారిపై షాప్ టు షాప్ ఫండ్ క్యాంపెయిన్ నిర్వహించావన్నారు.మానవతాదృక్పథంతో వయనాడ్ వరద బాధితులకు ఆర్థికతోడ్పాటు అందించాలని కోరారు. ఫండ్ క్యాంపెయిన్‌లో ప్రజల నుంచి మంచిస్పందన ఉందన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షులు చీరిక సంజీవరెడ్డి, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధుకృష్ణ,ప్రజాసంఘాల నాయకులు పొట్ట శ్రీనివాస్,బోయయాదయ్య, రాఘవరెడ్డి,యాట ముత్యాలు, బోదాసు వెంకటేష్, ఇట్టబోయినశేఖర్, ఆకులధర్మయ్య పాల్గొన్నారు.

స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామపంచాయతీలో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాలను చురుకుగా కొనసాగిస్తున్నారు. శుక్రవారం వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి మేరీ స్వర్ణకుమారి, మండల పంచాయతీ అధికారి ఝాన్సీ, గ్రామ ప్రత్యేక అధికారి దయాకర్ రెడ్డి, గ్రామ కార్యదర్శి ఎండి.జావిద్, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రవీణ్, అంగన్వాడీ టీచర్లు ధనలక్ష్మి, రామేశ్వరి, ఆశా వర్కర్స్ టి ధనలక్ష్మి విజయలక్ష్మి వి బి కే లు శ్యామల చంద్రకళ , గ్రామపంచాయతీ సిబ్బంది గిరి జగతయ్య, సుమతమ్మ పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ ట్రాక్టర్‌ను దగ్ధం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు

నవతెలంగాణ-ఆలేరు టౌను

మండలంలోని పటేల్ గూడెం గ్రామంలో గురువారం రాత్రి జాన్డీర్ ట్రాక్టర్‌ను గుర్తుతెలియని వ్యక్తులు పెట్రోల్ చల్లి దగ్ధం చేసిన సంఘటన చోటుచేసుకుంది. బాధితుడు,మాజీ సర్పంచ్ పుల్లం పద్మ యాదిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. తన వ్యవసాయ క్షేత్రం వద్ద వ్యవసాయ పనుల నిమిత్తం సాయంత్రం వరకు పనులు చేసి అక్కడే ట్రాక్టర్ పెట్టగా రూ.8 లక్షల విలువైన జాన్డీర్ ట్రాక్టర్, మోడల్ నెంబర్ 2012 , రోటవేటర్ మోడల్ ట్రాక్టర్ ని,వ్యవసాయ భావి వద్ద తగాదాల కారణంగా కొందరు పడరాని వ్యక్తులు పెట్రోల్ చల్లి దగ్ధం చేశారని తెలిపారు. గత కొంతకాలంగా కొందరు వ్యక్తులు తన నష్టపరిచే చర్యలకు పూనుకున్నారని తెలిపారు.విషయం తెలుసుకున్న ఎస్సై వెంకట శ్రీను ఘటనా స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించారు.పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.యాదాద్రి జిల్లా యాదాద్రి భువనగిరి జిల్లా క్లూస్ టీం సభ్యులు ట్రాక్టర్ దగ్ధమైన ఘటనా స్థలాన్ని పరిశీలించారు.

కేరళ వరద బాధితుల సహాయార్థం విరాళాల సేకరణ

నవతెలంగాణ-మాడుగులపల్లి

కేరళ రాష్ట్రం వయనాడు వరదబాధితుల కోసం శుక్రవారం మండలకేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. సుమారు 6064 మంది ప్రజలు స్వచ్చందంగా విరాళాలు ఇచ్చారని వారికి సీపీఐ(ఎం) తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని ఆ పార్టీ మండల కార్యదర్శి రొండి శ్రీను తెలిపారు. సేకరించిన ప్రతి రూపాయను జిల్లా కమిటీకి అప్పజెప్పడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి శ్రీకర్,సీనియర్ నాయకులు దేవి రెడ్డి అశోక్ రెడ్డి, చారి,భూపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పించిన ఎమ్మెల్యే వేముల

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలంలోని వెల్లంకి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు రావెటి రమేష్ సతీమణి రావిటి గాయత్రి అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వేముల వీరేశం భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు ఆర్థికసాయం అందించి నిరంతరం అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తాటిపాముల శేఖర్‌గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు ఐయిటిపాముల పెద్దులు, పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు సంగిశెట్టి సుదర్శన్, నాయకులు రాపోలు బలరాం పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు యువజనులే పట్టుగొమ్మలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

యువజన కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా లిమిర్యాలగూడ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అభ్యర్థి కోదాటి అనిల్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్ష అభ్యర్థి జాన్సీ అమర్ బాబులి ఆధ్వర్యంలో ఉమ్మడి బాపూజీ నగర్ నుండి రాజీవ్ భవన్ వరకు బైక్ ర్యాలీ గా వెళ్లి కేక్ కట్టింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. స్వచ్ఛదనం – పచ్చదనంలి కార్యక్రమంలో బాగంగా కౌన్సిలర్ కొమ్మన నాగలక్ష్మి, వార్డు ఇంచార్జ్ పాతూరి ప్రసాద్ చేతుల మీదుగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు నరేందర్ గౌడ్ , బూడిద సైదులు, పండుగ శ్రీను, అమీర్ అలీ (అడ్డు) ,జమీల్, నాగరాజు నాయక్,నాగు నాయక్,ప్రసాద్ ,కట్ట సంపత్,రమేష్,పరుశరామ్ ,నుమాన్, మధు, సతీష్,సైదా, దయాకర్, తదితరులు పాల్గొన్నారు..

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి

నవ తెలంగాణ -నకిరేకల్

సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రజలు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని నాలుగవ వార్డులో ఇంటింటికి మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలలో మొక్కలు నాటాలని, నాటిన ప్రతి మొక్కను పరిరక్షించి వాతావరణ సమతుల్యతను కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఆర్ పి లు, ఆశా వర్కర్లు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా కోమటిరెడ్డి లక్ష్మి జన్మదిన వేడుకలు

వతెలంగాణ-నాంపల్లి

మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి, సుశీలమ్మ ఫౌండేషన్ చైర్పర్సన్ కోమటిరెడ్డి లక్ష్మి జన్మదిన వేడుకలను శుక్రవారం నాంపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి, జిల్లా నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి, పూల వెంకటయ్య, పొనగంటి వెంకటయ్య, బిరుదోజు యాదమ్మ, ఈద శేఖర్, కస్తూరి గోవర్ధన్, సంఘం గణేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చండూర్ : మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సతీమణి కోమటిరెడ్డి లక్ష్మిరాజగోపాల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మున్సిపాలిటీలో టౌన్ పార్టీ అధ్యక్షులు అనంత చంద్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక ఇందిరాగాంధీ చౌరస్తాలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్ , కోడి శ్రీనివాసులు ట్రాస్మా జిల్లా అధ్యక్షుడు, మాజీ సర్పంచులు కోడిగిరిబాబు,కల్లికొండ జనార్ధన్, అబ్బానబోయిన లింగయ్య, నల్లగంటి మల్లేష్, రామూర్తి,కల్లెట్ల మారయ్య,పన్నాల లింగయ్య,ఐతరాజు మల్లేష్,గండూరి జనార్ధన్, బోడ వెంకటేశం, ఇరిగి వెంకటేష్ ,చంద్రశేఖర్, చొప్పరి రాజుచరణ్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

డాన్ బోస్కో కళాశాలలో ఫ్రెషర్స్ డే సంబరాలు

నవతెలంగాణ - చండూరు

స్థానిక డాన్ బోస్కో జూనియర్ కళాశాలలో శుక్రవారం 2024-25 విద్యాసంవత్సరంలో ప్రవేశం పొందిన నూతన విద్యార్థిని విద్యార్థులకు ద్వితీయ సంవత్సర విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికినారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ రాజేశ్ మాట్లాడుతూ డాన్ బోస్కో కళాశాల గత 40 సం నుండి వేలాది మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను కార్పొరేట్ స్థాయిలో అందిస్తుందన్నారు.కళాశాల ప్రిన్సిపల్ ఫాదర్ బలశౌరి రెడ్డి మాట్లాడుతూ ఈ కళాశాలలో విద్యను అభ్యసించిన అనేక మంది విద్యార్థులు వివిధ రంగాలలో తమ సేవలను అందిస్తున్నారన్నారు. విద్యార్థులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విద్యాబోధన చేస్తుందని ఈ అవకాశాలను వినియోగించుకొని ఉన్నతస్థాయి ప్రతిభావంతులు కావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.